కర్నూలు | నంద్యాల
వార్త
23 అక్టోబర్ 2025 గురువారం పేజీలు 4

# శ్రీశైలంలో ప్రారంభమైన.. కార్తికామసోత్సవాలు





**శ్రీశైలం ప్రాజెక్టు, అక్టోబరు22,ప్రబాతవార్త**
శ్రీశైలక్షేత్రంలో కార్తికమాసోత్స వాలు బుదువారం నుండి ప్రారంభమయ్యాయి. శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ ఆలయాలు పుష్పాలంకరణతో కనువిందుగా అలంకరించారు. సాయంకాలం ఆలయ ప్రధాన ద్వజస్థంభంకు పూజల అనంతరం ఆకాశదీపంను అర్చకస్వాములు వెలిగించారు. కార్తిక అఖండ శివభజన ప్రారంభం పూజలో ఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు. మొదటి రోజున భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు చేరుకున్నారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి కార్తిక దీపాలను నీటిలో వదిలారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థానం ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆలయ గంగధర మండపం వద్దకు చేరుకోని కార్తికదీపాలను వెలిగించారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్ధంకు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీతో కంపార్టుమెంట్లు అన్ని నిండిపోయాయి. రద్ది ఎక్కువగా ఉండడంతో దర్శనం అలస్యంగానే సాగింది. క్షేత్రపురవీదులన్ని భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.



# భారీ వర్షాలున్నాయ్..జాగ్రత్త..!

**: జిల్లా యంత్రాంగం అప్రమత్తం కావాలి**
**- జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :**
వాయుగుండం ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. రిజర్వాయర్లు, చెరువులు, నదీతీరాలు, లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వాగులు, వంకల వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో వాహన రాకపోకలను నిలిపివేసి, ప్రజలను సురక్షితమైన మార్గాల వైపు మళ్లించాలన్నారు. విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు పంట నష్టం జరగకుండా అవసరమైన సలహాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటు ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, అవసరమైతే ప్రజలను తరలించేందుకు షెల్టర్లు గుర్తించి ఆహార పదార్థాలు, అవసరమైన సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని ఆమె తెలిపారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ, వర్షాలు తగ్గుముఖం పడేంతవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు.



# మళ్లీ..భారీ వర్షాలు..!

వరుణదేవుడు శాంతించడం లేదు.. అదే జోరులో భారీ వర్షాలు.. ఇప్పటికే జిల్లాలో అతివృష్టి కారణంగా పలు సమస్యలు.. మళ్లీ భారీ వర్షాలు... దీంతో ప్రజల్లో అయోమయం.. భారీ వర్షాలకు రైతులు పాలుపోని స్థితికి చేరుకున్నారు.. సాధారణ జనజీవనం కూడా వర్షాల కారణంగా స్తంభిస్తోంస్తుంది.. ప్రధానంగా చల్లటి వాతావరణంతో వచ్చే ముసురు కారణంగా అనారోగ్య సమస్యలు...ఉమ్మడి జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రైతుల జీవనాధారాన్ని తాకాయి. పొలాల్లో నీరు నిలిచిపోవడంతో పలు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇప్పటికే కోతకు సిద్ధమైన పంటలు నీటి పాలవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, మందులు వేసి పెట్టుబడులు పెట్టిన రైతులు ఇప్పుడు నష్టాల బారిన పడ్డారు."పంటలు మునిగిపోయాయి, ఖర్చంతా వృథా అయింది. రుణాలు ఎలా చెల్లించాలి?" అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పంటనష్టం

- ఇప్పటికే అతివృష్టి...
- శాంతించని వరుణుడు
- పంటలు మునిగిపోయి నష్టపోయిన రైతులు
- జనజీవనం స్తంభనం.. అనారోగ్య సమస్యలు





**కర్నూలు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :**
వ్యవసాయ శాఖ అధికారులు ప్రభావిత మండలాల్లో పంటల స్థితిగతులు పరిశీలిస్తున్నారు. వర్షాల ప్రభావం జనజీవనం పైనా తీవ్రంగా పడింది. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు గుంతలతో నిండిపోవడంతో రాకపోకలు దాదాపు నిలిచిపోయాయి. పట్టణాల్లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. మురుగు నీరు ఎక్కడికక్కడ చేరి దుర్వాసన వెదజల్లుతోంది. దోమల ఉధృతి పెరిగి జ్వరం, వైరల్ వ్యాధులు ఎక్కువవుతున్నాయి. వైద్యశాఖ అధికారులు ప్రజలకు తాగునీరు మరిగించి తాగాలని, శుభ్రత పాటించాలని సూచించారు. అధిక వర్షపాతం వలన వచ్చిన నష్టాలపై ప్రభుత్వం ఇప్పటికే స్పందించింది. "భారీ వర్షాలతో నష్టపోయిన పంటలను అంచనా వేయించడానికి ప్రత్యేక బృందాలు పంపించారు. రోడ్ల మరమ్మత్తులు, నీరు తొలగించే పనులు జరుగుతున్నాయి. అయితే కొన్నిచోట్ల క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు జరగడం లేదు దీంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ శాఖ మరికొన్ని రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించ "డంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కర్నూలు జిల్లాకు సంబంధించి భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సిరి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. రిజర్వాయర్లు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాలను పరిశీలించి, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా, తగిన నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వాగులు, వంకల వద్ద నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న చోట వాహన రాకపోకలు నిలిపివేసి, ప్రజలను సురక్షితమైన ప్రత్యామ్నాయ రహదారులపైకి మళ్లించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో, ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రజలను తరలించేందుకు షెల్టర్ లను గుర్తించి, ఆహార పదార్థాలు అందించే విధంగా సిద్ధపడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## వైభవంగా అహోబిలంలో..
# స్వాతి సుదర్శన హోమం



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 22, ప్రభాతవార్తః**
ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో బుధవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రంను పురస్కరించుకొని దిగువ అహోబిల క్షేత్రంలో అంగరంగవైభవంగా శ్రీస్వాతి సుదర్శన హోమం రంగ మండపంలో నిర్వహించారు. సుదర్శన హోమాన్ని తిలకించేందుకు ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, తెలుగు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో చేరివచ్చారు. అలాగే బుధవారం కార్తీకమాసం మొదటిరోజు సందర్భంగా భక్తులు విరివిగా వచ్చి నవ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# ధర్మకర్తల మండలి..
# ఆఇద్దరు సభ్యులమాటేంటి..?

**బుజ్జగింతలు జరుగుతున్నట్లేనా..?**

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబరు22, ప్రభాతవార్త :**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు ధర్మకర్తల మండలికి సభ్యులుగా ఎంపికైన అఇద్దరు సభ్యుల మాటేంటి..? బుజ్జగింతలతో ప్రమాణ స్వీకారంకు హజరౌవుతారా..? అని క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. ధర్మకర్తల మండలి ప్రమాణా స్వీకారానికి తమ నాయకునికి ఆహ్వానం అందలేదని ఇరువురు సభ్యులు ఏకంగా ప్రమాణ స్వీకారంకు హజరుకాలేదన్నట్లుగా చర్చ జరిగింది. రా ష్ట్ర ప్రభుత్వం జిఓ ఆర్.టి.నెంబరు 1237 విడుదల చేసింది. ఛైర్మన్‌తో పాటు 17 మంది కాగా మరో 6 మందిని ప్రత్యేక ఆహ్వానీతులుగా ఎంపిక చేసింది. జిఓ వచ్చిన ఒకటి, రెండు రోజులోనే ప్రమాణ స్వీకారంకు హాజరుకావాలని చెప్పడంతో కొందరి సభ్యుల్లో అంసతృప్తి నెలకొందని తెలిసింది. ఎట్టకేలకు ప్రమాణ స్వీకారం పూర్తి చేసారు. సభ్యుల ఎంపికపై ఓ రకమైన చర్చజరిగితే తిరిగి జాబితాలో కొన్ని పేర్లు మార్పులు చేయాల్సి వచ్చింది. అది ఒకవైపు జరిగితే ఇంతలోపే ప్రమాణ స్వీకారంకు ఇద్దరు సభ్యులు రాకపోవడంపై మరింత చర్చాగా మారింది. ధర్మకర్తల మండలి కూటమి అంతా కలసే ఏర్పాటు చేసింది. అ ఇద్దరు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయాలని బుజ్జగింతలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ బుజ్జగింతలకు వారు వచ్చి అలకను వీడి ప్రమాణ స్వీకారం చేస్తారా లేదా అన్నది వెచిచూడాల్సి ఉంది. కూటమి తరుపున ఏర్పాటైన ధర్మకర్తల మండలి అంతా ఎటువంటి విబేదాలకు తావులేకుండా కొనసాగుతుందా...? లేదా అనేది కూడా వేచి చూడాల్సి ఉంది.



# వెల్దుర్తిలో.. వివాహిత మహిళ.. దారుణ హత్య..!

**- ప్రశాంతంగా ఉన్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు..**
**- హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది..**



**వెల్దుర్తి, అక్టోబర్22, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఐజి నగర్‌లో బుధవారం షేక్. షరీఫ్, నుర్జాహాన్‌బీల పెద్దకుమార్తె ఉజ్మా(35) ఉరఫ్ హాని అనే వివాహిత మహిళ హత్య చేయబడింది. కుటుంబసభ్యుల వివరాల మేరకు మసా_న్‌వలి, ఉజ్మా దంపతులు తమ నలుగురు పిల్లలతో ఐజి నగర్‌లోని ఒక ఇంటిలో నివాసముంటున్నారు. పని నిమిత్తం భర్త మస్తాన్‌వలి తెలంగాణలోని సిద్దిపేటకు వెళ్లాడు. అక్కడే అతను తాపీ మేస్త్రీ పని చేసుకుంటున్నాడు. అయితే పిల్లలు బడికి వెళ్లిన సమయంలోఈ హత్య జరిగి ఉంటుందని బంధువులు తెలిపారు. రోజువారి లాగే కాలేజి చదువుకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకున్న పెద్ద కుమారుడు, కుమార్తె తమ ఇంటికి తాళం వేసి ఉండడం గమనించి అమ్మ చెప్పులు బయటే ఉన్నాయి. ఇంట్లోనే ఉందా తాళం ఎవరు వేశారని వారు తాళం పగులగొట్టి లోపలికి వెళ్లారు. తమ అమ్మ బెడ్‌రూంలో రక్తపు మడుగులో పడి ఉండడాన్ని చూసి తట్టుకోలేక ఆ పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ తమ తాత, అవ్వ, మామలకు చెప్పారు.. వారంతా అక్కడకు చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ట్రైనీ ఎస్సై వి. విద్యశ్రీ ముందుగా అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ విషయం సమాచారం తెలుసుకున్న వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు, ఎస్సై అశోక్‌లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆమె మృతదేహం ప్రక్కన కోడవలి ఉంది. ఆమె ఒంటి నిండ, గోడలకు రక్తపు మరకలు ఉన్నాయి. ఆధారాలు సేకరించేందుకు పోలీస్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ హత్యపై వారు దర్యాప్తు చేపట్టారు. ఈ హత్య కేసు చేధించేందుకు డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీంలు వస్తున్నట్లు సమాచారం. ఈ హత్యకు సంబంధించి కారణాలు తెలియాల్సి ఉంది. పట్టపగలు నడివీధిలో ఇంట్లోకి వచ్చి ఎవరు హత్య చేసి ఉంటారని కుటుంబసభ్యులు ఆవేదన చెందుతున్నారు. ప్రశాంతంగా ఉన్న వెల్దుర్తి పట్టణ ప్రజలు ఈ హత్యతో ఒక్కసారిగా



# కూటమి మాదే.. కట్టడి చేసేది ఎవరు..!?

**: మా ట్రాక్టర్ ఆపితే.. అధికారికి ట్రాన్స్ఫర్ తప్పదు..**
**: ఆ చోట నాయకినితో అధికారులకు అన్ని సమస్యలే..**
**: అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణా..**



**నందవరం అక్టోబర్ 22 ప్రభాతవార్త :**
గత ప్రభుత్వం ఇసుకపై తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలకు భారం పడుతూ ఉందని పలుమార్లు వైకాపా ప్రభుత్వానికి తెలియపరిచిన చెవిటి వాడిని దగ్గర శంఖం ఊదినట్లుగా ఆ ప్రభుత్వం వ్యవహరించింది. 2024లో జరిగిన ఎన్నికలలో గతంలో 151 యొక్క సీట్లతో గెలుపొందిన వైకాపా పార్టీకి 11 సీట్లకే పరిమితం చేశారు ప్రజలు. ఇదంతా ఆ ప్రభుత్వంలో నాయకులు తీసుకున్న మద్యం, ఇసుక మాఫియా లే కారణని తెలుస్తోంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని తొలగించి ప్రజలకు ఇసుక ఉచితంగా అందే విధంగా వివిధ చోట్ల ఇసుక టెండర్లను వేయించి ప్రజలకు అందిస్తున్నారు. ఇసుక దళారులు టెండర్లు లేని చోట ఇసుక రవాణాను చేపడితే కఠిన చర్యలతో పాటు ట్రాక్టర్లను, లారీలను సీజ్ చేయాలని ప్రభుత్వం ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నందవరం మండలం నాగలదిన్నె గ్రామం తుంగభద్ర నది నుండి అక్రమ ఇసుక రవాణా ప్రతిరోజు ఎమ్మిగనూరు పట్టణానికి ప్రభుత్వ కార్యాలయాల ముందు కైరవాడి గ్రామానికి చెందిన ఓ తెలుగుదేశం నాయకుడు కురువ వీరేష్ తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇది ఏమి అని ఎవరైనా అధికారులు ప్రశ్నిస్తే అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మాదే.. మా ట్రాక్టర్లను కట్టడి చేసేది ఎవరు అంటున్నారు. అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లను పోలీస్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు నిలిపివేస్తే నిలిపివేసిన అధికారికి 24 గంటల్లోనే ట్రాన్స్ఫర్ చేయిస్తామని మాట్లాడుతున్నట్లు వినికిడి. ఆ చోట నాయకుని ట్రాక్టర్లు నిలపాలన్న, ఆ నాయకునికి ప్రభుత్వ కార్యాలయాలకు పిలిచి మాట్లాడాలన్నా నందవరం మండలంలో ఉన్నటువంటి అధికారులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. మండలంలో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చినప్పటి నుండి ఆ నాయకునితో అన్ని సమస్యలే మొదలవుతున్నాయి. ఇదంతా చూస్తుంటే కూటమి ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి చెడ్డ పేరు వచ్చే విధంగా తయార వుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, రాజకీయ నాయకులు కల్పించుకొని ఇలాంటి చిందులు వేస్తున్న చోట నాయకులపై చర్యలు తీసుకోవాలి..



# ప్రత్యేక అలంకరణలతో..
# విరాజిల్లుతున్న మహానంది



**మహానంది, అక్టోబర్ 22, ప్రభతవార్తః**
మహానంది పుణ్యక్షేత్రం రంగు రంగుల విద్యుత్ కాంతులతో విరాజిల్లుతుంది. నెలరోజుల పాటు భక్తిశ్రద్దలతో కార్తీకమాసం భక్తులతో కిట కిట లాడుతుంది. కార్తీమాస పర్వదినం సందర్భంగా ఈవో శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో మహానంది క్షేత్రంలోని ఆలయ గోపురాలు, ప్రహారి ప్రత్యేక విద్యుత్ అలంకరణలతో ముస్తాబయ్యాయి. ఈకాంతులు స్థానికులతో పాటు భక్తులను ఆహ్వానించేలా అబ్బురపరుస్తున్నాయి.



# జాయింట్ కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త:**
ఇటీవలే నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పదవి భాధ్యతలు చేపట్టిన కార్తిక్‌ను నందికొట్కూరు నియోజకవవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య బుధవారం మర్యాద పూర్కంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలపై జాయింట్ కలెక్టర్‌తో చర్చించినట్లు తెలిసింది.



# వైన్ షాపులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త**
: పట్టణంలోని పలు వైన్ షాపులను బుధవారం నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అకస్మిక తనిఖీలు చేశారు. స్టాక్ మరియు క్యూఆర్‌కోడ్ లను పరిశీలించారు. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా షాపులను నిర్వహించాలని, కల్తీ మద్యంపై వస్తున్న ఆరోపణలపై షాపుల నిర్వాహాలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలని ఆయన సూచించారు. వినియోగదారులతో మాట్లాడుతు మద్యం కొనుగోలు చేసే సమయంలో క్యూఆర్ కోడ్ తో చెక్ చేసుకోవచ్చునని, ప్రభుత్వం కల్తీ మద్యం నివారిచేందుకు ప్రతిష్టాత్మకంగా క్యూర్‌ఆర్‌కోడ్ యాప్‌ను తెచ్చిందన్నారు. ఆన్‌లైన్ చెల్లింపులను ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, రూరల్ సి.ఐ. సుబ్రమణ్యం పాల్గొన్నారు.



# సమస్యలపై పిడికిలి బిగిస్తున్న ఎస్‌టియు



: మెంబర్‌షిప్ డ్రైవ్‌పై ఒకేరోజు మండలమంతా పర్యటన : బ్యాచ్‌లుగా విడిపోయి సభ్యత్వనమోదు చేసిన సంఘం నేతలు : ఉద్యమనేపథ్యాన్ని చూసి సంఘంచేరాలని కొత్తటీచర్స్‌కు పిలుపు : రికార్డుస్థాయిలో ఎస్‌టియు సభ్యత్వాన్ని తీసుకున్నట్లు ప్రకటన

**డోన్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రంలోని ప్రధాన ఉపాధ్యాయ సంఘాల్లో ఒకటైన ఎస్‌టియు ముందుండి నడుంబిగిస్తోంది. ఈమేరకు ఉపాధ్యాయులందరి తరుపున పోరాటం చేసేందుకు ప్రధానభూమికను పోషించేందుకు అవసరమైన గ్రౌండ్‌లెవల్ స్ట్రెంక్ట్ అయినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆ సంఘం ముఖ్యనేతలు శ్రీకారం చుట్టారు. ఇందులో బాగంగా బుదవారం ఒకేరోజు ప్రత్యేక మెంబర్‌షిప్ స్పెషల్‌డ్రైవ్‌గా నిర్ణయించుకుని సంఘం ముఖ్యనాయకులంతా వివిద రూట్లకు గ్రూపులుగా విడిపోయి మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ లందరిని కలిసి సభ్యత్వాన్ని నమోదు చేసారు. ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి జెఎండి ఎక్బాల్, స్టేట్ కౌన్సిలర్ జివి రమణల ఆధ్వర్యంలో సి శ్రీనివాసులు, టి శ్రీనివాసులు, దేవేంద్రప్ప, విశ్వనాథ్, రాంప్రసాద్, రంగనాథ్ తదితరులు టీమ్స్‌గా ఏర్పడి మండలంలోని యు కొత్తపల్లి, ఆవులదొడ్డి, తిమ్మాపురం, వెంకటనాయునిపల్లి, కామగానికుంట్ల, సొంపురం, దొరపల్లి, చిన్నమల్కాపురం, యాపదిన్నె, దేవరబండ, సీసంగుంతల, కమలాపురం, వలసల, ఉంగరాని గుంట్ల, చనుగొండ్ల, యు కొత్తపల్లి, మిద్దేపల్లి, తాడూరు, చిన్నమల్కాపురం, కొత్తకోట, మలా ్యల తదితర గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టియు చేస్తున్న, చేసిన ఉద్యమపంథాను సంఘం నేతలు వివరించారు. దశాబ్దాలతరబడి పోరాటం చేస్తున్న ఘనతను గురించి వారు వివరించారు. సంఘం చేపట్టిన ఉద్యమ నేపథ్యానికి ఆకర్షితులై అనేకమంది ఉపాధ్యాయులు తమ సంఘం సభ్యత్వాన్ని స్వచ్చందంగా స్వీకరించినట్లు ఆ సంఘం నేతలు శ్రీనివాసులు తెలిపారు. కొత్తగా డిఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ పుస్తకాన్ని ఈ సందర్భంగా వారు ఉచితంగా అందజేసారు.

**నేపథ్యం చూడండి..సంఘంలో చేరండి: ఎస్‌టియు**

ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేసు ్తన్న తమ సంఘం నేపథ్యాన్ని సంఘం నేతలు సవివరంగా తెలుసుకుని సభ్యత్వాన్ని స్వీకరించాలని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు ఎక్బాల్, రమణ, సీనియర్ నాయకులు శ్రీనివాసులు విజ్ఞప్తిచేసారు. తమ సంఘం నడిపిన ఉద్యమాలను ప్రభుత్వంపై తిరుగుబాటు జెండాను ఎగురవేసి పరిస్కరించిన సమస్యలను వారు గుర్తుచేసారు. అందుకే తాము ప్రతి ఉపాధ్యాయు డిని కోరుకునేది ఒక్కటేనని ఉద్యమ నేపథ్యాన్ని చేసి సంఘంలో చేరాలని అభ్యర్థించారు.

**ప్రభుత్వంపై వత్తిడి తెస్తాం:**

పిఆర్‌సిని ప్రకటించడంలో ప్రభుత్వం తాత్సా ర్యం చేస్తుందని తక్షణమే ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్‌చేసారు. ధరలసూచీకి, ప్రస్తుతం వెచ్చిస్తున్న వేతనాలకు పూర్తి వ్యత్యా స్యసం ఏర్పడిందని ఈ అంతరాన్ని తగ్గించేందుకు తక్షణమే 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించి పిఆర్‌సి ఛైర్మన్ నియమించాలని లేనిపక్షంలో ఉపాధ్యాయ లోకాన్ని కూడగట్టి అతితొందరలోనే కార్యచరణను ప్రకటిస్తామన్నారు. ఉపాధ్యాయలోకం ఇప్పటికే కన్నెర్ర చేసిందని అదికాస్త అగ్నిగోళంగా మారకముందే ప్రభుత్వం నీళ్లు చల్లే కార్యక్రమాన్ని చేపట్టాలని లేనపక్షంలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని సంఘం నేతలు ఎక్బాల్, టి శ్రీను, రమణ, సి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సభ్యత్వ నమోదు స్పెషల్‌డ్రైవ్‌లో సంఘం నేతలు రామాంజినేయులు, రాంమోహన్, రంగనాథ్, రామదాసు, భాస్కర్, మోహన్, వెంకటేష్, రాంప్రసాద్, డాక్టర్ దేవేంద్రప్ప, విశ్వనాథ్, విజయలకిషిమి పాల్గొన్నారు.

# ముస్లీం శ్మశాన వాటికకు స్థలం కేటాయించండి

**కొత్తపల్లె, అక్టోబరు 22, ప్రభాతవార్తః** ముస్లీం స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని రఫీ మన్సూర్ అన్నారు. బుధవారం తహశీల్దార్ ఉమారాణికి వినతిపత్రం అందజేశారు. 167 కె జాతీయ రహదారిలో స్మశాన వాటిక పోతుందని ముందుగా స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.

# మున్సిపల్ కార్మికుల ధర్నా..!



**కర్నూలు, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపుమేరకు సమ్మె సన్నాహక దశల వారి ఆందోళన కార్యక్రమాలలో భాగంగా కర్నూల్ నగర పాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగంలో పనిచేయుచున్న పారిశుద్ధ కార్మికులు ఏఐటియుసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కర్నూల్ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి అధ్యక్షతన వహించారు. ధర్నా అనంతరం నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ ప్రజలకు ఉచితలను ,పథకాలను , అందించడంలో ముందున్న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలపై శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. మరణించిన అవుట్సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి పిల్లలకు ఔట్సోర్సింగ్ విధానంలో పనుల్లోకి తీసుకోవాలన్నారు. ఈనెల 25న బైకు ర్యాలీలు, 27న ఆర్జెడి కార్యాలయం ముట్టడి, 29 ,30వ తేదీలలో విజయవాడ సిడిఎంఏ కార్యాలయం ఎదుట దీక్షలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏఐటియుసి నగర సెక్రెటరీ జి చంద్రశేఖర్ , ఉప ప్రధాన కార్యదర్శి ,టి. రామాంజనేయులు , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నల్లన్న, మున్సిపల్ నాయకులు మాణిక్యం, ఎల్లప్ప, ఏసన్న, సాలు, బాబూలాల్ స్వాములు, సయ్యద్ భాష బాలరాజు ,సునీత ,లక్ష్మీదేవి, మహేశ్వరి, రామేశ్వరీ, కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్డీని కలిసిన గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్



**కర్నూల్ హాస్పిటల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :**ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ కర్నూలు జిల్లా తరపున జోన్ 4 లో ఖాళీగా ఉన్న నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2, హెడ్ నర్సెస్, నర్సింగ్ ట్యూటర్స్ పోస్టులను భర్తీ చెయ్యాలి అని కడప ఆర్ డి డాక్టర్రామ గిడ్డయ్య వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ నెలాఖరులోగా గ్రేటు హెడ్ నర్సస్ ప్రమోషన్లు లిస్టు ఫైనల్ మెరిట్ లిస్టు పెడతామని సానుకూలంగా స్పందించారు సమావేశములో నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యకురాలు శ్రీమతి రాధమ్మ, కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ లీలావతి, కార్యదర్శి బంగారి, ట్రెజరర్ లక్ష్మి నరసమ్మ, హెడ్ నర్స్ శ్రీ గౌరీ, స్టాఫ్ నర్సెస్ ఎన్ జి రేణుక మోలాలమ్మ, రేవతి, సుశీల పాల్గొన్నారు

# సంకిరేణిపల్లెకు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు

– తృటిలోతప్పిన ప్రమాదం : శిథిలావస్థకు చేరుకున్న పగిద్యాల రోడ్డుకు మోక్షమెప్పుడు వస్తుందో ! : కలెక్టర్ గారు.. స్పందించి రోడ్డు మరమత్తులకు చర్యలు తీసుకొండి..



**పగిద్యాల, అక్టోబరు 22,ప్రభాతవార్త :** నందికొట్కూరు ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో నుండి పగిద్యాల మండలం సంకిరేణిపల్లెకు బుధవారం సాయంత్రం ఆర్‌టిసి బస్సు బయలు దేరింది. నందికొట్కూరు పగిద్యాల మధ్యన వున్న బాధనమ్మ బావివద్ద పగిద్యాల నుండి లారీ వస్తుంది. నందికొట్కూరు నుండి వస్తున్న ఆర్‌టిసి బస్సు ఆరీకి సైడ్ ఇస్తున్న నేపథ్యంలో రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడం వల్ల బస్సు ఒక వైపు ఒరిగిపోతుందని గమనించి డ్రైవర్ చాకచక్యంతో సడన్‌గా బ్రేక్ వేయడంతో తృటిలో ప్రమాదనం తప్పిపోయిది. ఒక్కసారిగా బస్సు ఒరిగిపోవడంతో బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గరయ్యారు. పగిద్యాల నండి నందికొట్కూరుకు వెళ్తున్న లారీ నందికొట్కూరు నుండి సంకిరేణిపల్లెకు వస్తున్న ఆర్‌టిసి బస్సు బాధనమ్మ బావవద్ద ఎదురు పడటం బస్సు సైడుకు తీసుకుంటున్న సమయంలో సంఘటన చోటు చేసుకోడంవల్ల వాహనదారులకు తీవ్ర అంతరాయం నెలకొంది. రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు 7గంటల సమయంలో ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రయాణికులు బురదలో ఇరుక్కపోయిన బస్సును తోయడానికి ఎంతప్రయత్నించినా కదలకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురికావడం జరిగింది. పగిద్యాల మండలం నుండ సంకిరేణిపల్లె , బీరవోలు, ఆంజనేయనగర్, పగిద్యాల, గణపురం, ప్రాతకోట, లక్ష్మాపురం, భాస్కరాపురం గ్రామాలకు నందికొట్కూరు ఎపిఎస్‌ఆర్‌టిసి బస్సలు, లారీలు, జీపలు, అదేవిధంగా ఆటోలు, ద్విచక్రవాహనాలు నిత్యం రద్దీగా తిరుతాయి. అయితే రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో తరచుగా ప్రమాదాలకు చోటుచేసుకుంటున్నాయి. ఒకే రోజు మూడు ప్రమాదాలు జరిగి తీవ్రగాయాలపాలయి తృటిలో ప్రమాదాల నుండి బయటపడి



బట్టకట్టడం జరిగిన సంఘటనలు కోకోళ్లలు. శిథిలమైన రోడ్డును మరమ్మతులు చేపట్టాలనీ ఎన్నోసార్లు వార్తాపత్రికలలో పతాకశీర్షిన వార్తలు వచ్చినా పట్టించుకునే నాథుడే కరువయ్యారనీ మండల ప్రజలు విచారం వక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు ఈ శిథిలమైన రోడ్డుపై ప్రయాణం చేస్తున్నా శిథిలమైన రోడ్డు మరమ్మతులు అటువదిలేసినా రోడ్డుకు ఇరువైపుల గుంతలమయమైనగుంతలను పూడ్చితే బాగుంటుందనీ ఆపనికూడా చేపట్టకపోవడం పట్ల వాహనం దారులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ గారు..మీరైనా స్పందించి శిథిలమైన రోడ్డు మరమత్తులకు చర్యలు తీసుకోవాలనీ మండల ప్రజలు కోరుతున్నారు.

# పులికొండ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు



**పత్తికొండ, అక్టోబరు 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పులికొండ గ్రామంలో 9 ఏళ్ళ భాలికకు డెంగ్యూ జ్వరం సోకినట్లు జిల్లా అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు బాలిక చుట్టు ప్రక్కల నివాస గృహాలు లార్వా నిర్వహించి దోమల మందును పిచికారి చేశారు. అదే విధంగా బాలిక కేజీబీవీ స్కూల్ నందు చదువుతున్న విషయం తెలుసుకొని అక్కడ కూడా యాంటీ లార్వా ఆపరేషన్ చేయించడం జరిగింది. అలాగే చుట్టుప్రక్కల ప్రాంతాలలో గ్రామపంచాయితీ వారి సహకారంతో స్ప్రేయిగ్ చేశారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మలేరియా యూనిట్ అఫీసర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ సాయిబాబా, ఏఎన్ఎంలు ఎంఎల్‌హెచ్‌పి ఆశాలు పాల్గొన్నారు.

# నేల బెలుంలో కార్తీకమాస పూజలు ప్రారంభం

**కొలిమిగుండ్ల, అక్టోబరు 22, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో గల నేల బెలుంలో కార్తీకమాస పూజలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. పురాతన క్షేత్రమైన మల్లేశ్వరస్వామి ఆలయంలో అనాధి నుండి కార్తీకమాస పూజలు విశేషంగా జరుపుతున్నారు. ఈక్రమంలో ఆలయ అర్చకులు రవిస్వామి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈపూజా కార్యక్రమాలు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. తొలిరోజు సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రతిసోమవారం భక్తులు అధికంగా వస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిసోమవారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు

# సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి

– పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్



**హొళగుంద, అక్టోబరు 22, ప్రభాతవార్త;** సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలకేంద్రమైన హొళగుందలోని సచివాలయం-3ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతిరోజు చేసిన పనులను రికార్డులో నమోదు చేయాలన్నారు. ఉన్నతాధికారులు అడిగిన వెంటనే తాము చేసిన పనులను రికార్డుల ద్వారా చూపించాలని సూచించారు. ఉద్యోగాన్ని ఉద్యో గంలా గాకుండా ఒక బాధ్యతగా చేయాలన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలన్నారు. మీ ద్వారా పరిష్కారం కాని సమస్యలను తనదృష్టికి తీసుకురావాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ హరీష్, చాణిక్య, డిజిటల్ అసిసె ంట్ పవిత్ర, మహిళా పోలీసు భారతమ్మ, హార్టికల్చర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



**గోనెగండ్ల, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ప్రతి ఒక్క విద్యార్థి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అలాం టప్పుడే శారీరక, మానసిక వికాసం వస్తుందని కర్నూలు ఈగల్ సెల్ ఎస్ఐ సుజన్‌కుమార్, హెచ్ఎం నాగభూషణం,లక్ష్మయ్య అన్నారు.బుధవారం గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు డ్రగ్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత మత్తుపదార్థాలను వాడటం వల్ల వారి జీవితాలను ఇబ్బందుల్లోకి తీసుకువెలుతుందన్నారు.విద్యార్థులు తెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవిత విదానాన్ని అవలంబించాలని కోరారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పిల్లలు నడవడిక పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని కోరారు.డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు,డ్రగ్స్ ఇక వ్యక్తినే కాదు సమాజాన్ని,కుటుంబాన్ని నాశనం చేస్తుందని తెలిపారు.డ్రగ్స్ వద్దు బాబో అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు.డ్రగ్స్‌ఫ్రీసోసైటీ కోసం పాటుపడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఈగల్ సెల్ సిబ్బంది రమేష్,శక్తి టీం నాగన్న ,పీఈటీ జాకీర్‌హుసేన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం



**తుగ్గలి, అక్టోబరు 22, ప్రభాతవార్త:** ఉల్లి రైతుల కష్టాలను కూటమి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డిడ మనువడు వైకాపా పత్తికొండ నియోజకవర్గం ఐటి అధ్యక్షుడు తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం తన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు మద్దతు ధరతో ఉల్లి కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, నేటికి ఉల్లి పంట నష్టపరిహారం జమకాలేదన్నారు. రైతులు అప్పులు చేసి ఉల్లి పంటను సాగు చేస్తే సరైన మద్దతు ధర లేక రైతులు కుదేలు అయ్యారన్నారు. మార్కెట్‌లో ఉల్లి ధర రూ.20లు పలుకుతుంటే మారెకట్ నందు కనీస మద్దతు ధరకు కూడా ప్రభుత్వం కొనడంలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఉల్లి పంటకు కననీస మద్దతు ధర రూ.3 వేలు ప్రకటించి కొనుగోలు చేస్తే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ఉల్లి సాగు చేసిన ప్రతి రైతుకు రూ.50 వేలు ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని ప్రకటించిన పరిహారం అందలేదని, కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క పంటకు మద్దతు ధరలు ప్రకటించినా ఏ పంటకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18నెలలు గడుస్తున్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ పనులు ప్రారంభం కాలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కోని రైతులను ఆదుకోవాలని ఆయన తెలిపారు.

# కుల మతాలు, రాజకీయ పార్టీలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తే కేసులు నమోదు చేస్తాం

– ఆదోని వన్ టౌన్ సీఐ శ్రీరామ్ హెచ్చరిక



**ఆదోనిటౌన్, అక్టోబరు 22, ప్రభాతవార్త;** కుల, మతాలను, రాజకీయ పార్టీలను రెచ్చగొట్టే విధంగా ఎవరనా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసినా, మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదోని వన్ టౌన్ సీఐ శ్రీరామ్ హెచ్చరించారు. బుధవారం సా ్థనిక సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన ఎ.నూర్‌అహమ్మద్ అనే వ్యక్తి గత మూడు రోజుల క్రితం మతాలు, ఇరు రాజకీయ పార్టీల మధ్య విబేధాలను సృష్టించేవిధంగా, ఇరు మతాలు, ఇరు పార్టీల మనోభావాలను దెబ్బతీసేవిధంగా సోషల్ మీడియాలో పోస్టు చేశాడన్నారు. ప్రజలు ఇలాంటి అంశాలను చూడడం వల్ల ఇరు మతాలు, ఇరు రాజకీయ పార్టీల వారు భావోద్వేగానికి గురవుతారన్నారు. ప్రజా శాంతికి భంగం కలిగే ప్రమాదం ఉందన్నారు. సదరు వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బైండోవర్ చేసి గట్టిగా మందలించి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా ఈ విధంగా మతం యొక్క మనోభావాలను దెబ్బతీసేలా, ఇరు పార్టీల మధ్య గొడవలు సృష్టించేవింగా పోస్టులు పెడితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని సీఐ హెచ్చరించారు.

# కోటి సంతకాలతో ప్రజా ఉద్యమం

– పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** కోటి సంతకాలతో ప్రజా ఉద్యమానికి వైఎస్సార్‌సీపీ శ్రీకారం చుట్టిందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ,రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ఈ ఉద్యమంతో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాల్సిందేనన్నారు.ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు పరిపాలన మోసపూరితంగా సాగుతుందన్నారు.ఎన్నికల సమయంలో చెపే ్పది ఒకటి అధికారంలోకి వచ్చాక చేసేదొకటిగా ఉందన్నారు.నాడు జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టాడన్నారు.నేడు పేద విద్యార్థులకుఇ వైద్య విద్య దూరం చేసేందుకు తెగబడుతున్నారని మండిపడ్డారు.ఫీజు రీయంబర్స్‌మెంట్,నాడు-నేడు పనులతో పాఠశాలల రూపురేఖలను నాడు జగనన్న మార్చారని గుర్తుచేశారు.అనంతరం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సూదేపల్లి శరభారెడ్డి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి,నర్సాపురం క్రిష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ బాలరంగస్వామి, బాలక్రిష్ణ, క్రిష్ణాపురం యల్లస్వామి పాల్గొన్నారు.

# రెండేళ్లుగా ఎంపీటీసీలకు అందని గౌరవేతనం !

: పేరుకే ప్రజా ప్రతినిధులు.. : తమను ఎవరు పట్టించుకోవడంలేదని ఎంపిటిసిలు ఆవేదన..!



**పెద్దకడబూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపిటిసిలకు రెండేళ్లగా గౌరవేతనం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేరుకే ప్రజా ప్రతినిధుల మని తమను ఎవరు గుర్తించడం లేదని జాలవాడి ఎంపిటిసి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీటీసీలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని దాదాపు రెండేళ్లుగా 22 నెలలు గా తమకిచ్చే గౌరవేతనము కూడా సంబంధిత అధికారులు ఇవ్వడం లేదని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడానికి తమకు నిధులు కేటాయించడం లేదన్నారు మండల సర్వసభ్య సమావేశాలకు మాత్రం అధికారులు తమకు సమాచారం ఇస్తారు తప్ప ప్రభుత్వ కార్యక్రమాలకు తమను భాగస్వాములు చేయడం లేదన్నారు ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల్లో తమకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు గ్రామాల నుండి మండల కేంద్రాల్లో జరిగే సమావేశాలకు కూడా రావడానికి ఒక్కొక్కసారి డబ్బు లేక ఇబ్బందులు పడ్డామన్నారు ప్రజలకు పనులు చేపించాలన్న ఎక్కడికైనా వెళ్లాలన్నతమకు నిధులు ఇవ్వడం లేదని దీంతో ఎంపిటిసిలు ఏమి చేయలేక ఇళ్లకే పరిమితమయ్యారన్నారు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనవసరంగా ఎంపిటిసిలుగా పోటీ చేశామని చాలామంది ఎంపిటిసిలు బాధపడుతున్నారన్నారు కనీసం మూడు నెలలకు ఒకసారి అయినా తమకు ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనాన్ని అందించాలని కోరారు ప్రోటోకాల్ ప్రకారము గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించి అభివృద్ధి పనులకు ఎంపిటిసిలకు నిధులు కేటాయించాలని జిల్లా ఉన్న అధికారులకు విజ్ఞప్తి చేశారు ఎంపిటిసిల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని తమకు పెండింగ్ లో ఉన్న 22 నెలల గౌరవవేతాన్ని ఇచ్చి ఎంపీటీసీలను ఆదుకోవాలని జిల్లా సంబంధిత అధికారులను ఆయన కోరారు.

# వైకుంఠం జ్యోతిని సన్మానించిన నాయకులు



**చిప్పగిరి, అక్టోబర్, 22, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతిని బుధవారం చిప్పగిరి మండలం టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ వైకుంఠం వెంకటేశులు, కొండ రామాంజనేయులు, తదితరులు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ మండల కన్వీనర్ వైకుంఠం వెంకటేశులు మాట్లాడుతూ ఆలూరు నూతన ఇంచార్జి వైకుంఠం జ్యోతి మొట్టమొదటిసారిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులతో కలిసి గ్రీవెన్స్ ఏర్పాటుచేసి సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కరించుటకు కృషి చేస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిల ఆధ్వర్యంలో ఆలూరు టిడిపిలో నూతన ఉత్సాహం ఉరుకులు పడుతుందన్నారు. ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు ఆమె ఆధ్వర్యంలో చిప్పగిరి మండలం అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంచర్ల తిమ్మప్ప, పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**కర్నూలు, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ కి పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, నగర సహాయ కార్యదర్శి చంటి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రవేట్ హాస్పిటల్స్ కి ఆరోగ్యశ్రీ నిధులు 2700 కోట్లు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించే వరకు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్టు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు అక్టోబర్ నెల 10వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేశారని దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడతా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వీడనాడి పెండింగ్ బకాయిలు చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవాలని వారి డిమాండ్ అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వస్తే అత్యవసర సమయంలో వైద్యం అందక ఏ ఒక్క ప్రాణం పోయినా అది ప్రభుత్వ హత్యగానే భావించవలసి వస్తుందని వారు హెచ్చరించారు కావున కూటమి నాయకులు ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా పేద ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ప్లాస్టిక్ విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు



**బనగానపల్లె, అక్టోబరు 22, ప్రభాతవార్తః** బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ కవర్లవిక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ పంచాయితీ ఈవో బొమ్మిరెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకంపై విధించిన నిషేధం ఏవిధంగా అచరణలో ఉందోనని తమ గ్రామ పంచాయితీ సిబ్బందితో దుకాణాల్లోన తనిఖీలు చేశారు.ఈతనిఖీల్లో ప్లాస్టిక్ కవర్లు లభించిన మూడ కిరాణాషాపులకు, రెండు కురగాయాల వ్యాపారస్థులకు జరిమాన విధించారు.ఈ సందర ్భంగా ఈవో బొమ్మిరెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలన్నదే మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మ అదేశమని ఏ దుకాణాదారులు ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని వారికి సూచించారు. గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# చికిత్సల నుంచి కోలుకోలేక మహిళ మృతి

**దేవనకొండ, అక్టోబరు 22, ప్రభాతవార్త ;** పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామానికి చెందిన పింజారి ఫాతిమా బైకు ప్రమాదంలో గాయపడి చికిత్సల నుంచి కోలుకోలేక మంగళవారం మృతిచెందినట్లు దేవనకొండ సీఐ వంశీనాథ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పింజారి ఫాతిమా తన భర్త కాశీంతో కలిసి మంగళవారం దేవనకొండలో తమ బంధువుల పొలంలో పత్తి తీసేందుకు వచ్చింది. తిరుగు ప్రయాణంలో కర్నూలు-బళ్లారి మార్గంలో యూసుఫ్ పొలం వద్ద కళ్లు తిరిగి బైకుపై నుంచి పింజారి ఫాతిమా కింద పడిపోయింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో భర్త 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, అంబులెన్స్ ద్వారా కర్నూలుకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్సల నుంచి కోలుకోలేక మంగళవారం రాత్రి మృతిచెందింది. మృతురాలి మామ పింజారి లాలప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# పట్టణాలకు కదులుతున్న వలసబండ్లు

**గోనెగండ్ల, అక్టోబరు 22, ప్రభాతవార్త :**

గోనెగండ్ల మండల నుంచి వలసబండ్లు కదులుతున్నాయి.బుధవారం ఉదయం గోనెగండ్ల చింతాలముని స్వామి వీధి నుంచి 40కుటుంబాలు సంగారెడ్డి జిల్లాలో పత్తి తీసే కూలీపనులకు గాను వాహనాలలో బయలుదేరారు.అలాగే గత మూడు,నాలుగు రోజులుగా గోనెగండ్ల మండలం నుంచి వలసబండ్లు వరస పట్టాయి. గోనెగండ్ల ఎస్సీకాలనీ,బీసీ కాలనీ నుంచి 120 కుటుంబాలు తెలంగాణా,రాజంపేట,గుంటూరు,కర్ణాటకలోని మటమ్రి ,రాయచూరు,గ్రామంకు రెండు బొలేరో బండ్లలో వలసలు వెళ్లారు.గత మూడు,నాలుగు రోజుల నుంచి గోనెగండ్ల మండల గ్రామాల నుంచి 400 కుటుంబాల పైగానే హైదారాబాద్,గుంటూరు,రాయచూరు,రాజంపేట,పట్టణాలకు కూలీలు వలసలు వెళ్లారు.అక్కడ పత్తి పొలాలలో పనులకోసం వెలుతున్నట్లు కూలీలు చెపుతున్నారు.కేజీ పత్తి తీస్తే రూ.15 ఇస్తున్నారని అందుకు ఒప్పందం కుదుర్చుకొని వెలుతున్నట్లు తెలిపారు.మళ్లీ క్రిస్టమస్ పండుగకు ఊరికి వస్తామని కూలీలు తెలుపుతున్నారు.ఇక గ్రామాల్లోని పంట పొలాల్లో పనులు లేక పోవడంతో కూలీలు బతుకుజీవుడా అంటు పొట్ట చేతపట్టుకొని పట్టణ ప్రాంతాలకు వలసలు వెలుతున్నారు.స్థానికంగా కూలీ పనులు లేవు.భార్య పిల్లలు,తల్లిదండ్రులను పస్తులు ఉంచలేము.కావున ఇతర ప్రాంతాలకు వలసపోతున్నాం అంటు గోనెగండ్ల మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి వందలాది మంది కూలీలు వలసబాట పట్టారు.పలు గ్రామాలకు చెందిన కూలీలు ఆటోలో,ట్రాలీ ఆటోలలో బతుకు జీవుడా అంటు భార్యపిల్లలతో కలసి గత మూడు,నాలుగు రోజులుగా బయలుదేరుతున్నారు.ఉపాధి పనులు అన్ని గ్రామాల్లో కల్పిస్తున్నాం అంటు అధికారులు ప్రకటనలు చేస్తున్నారే గాని అవి అమలుకు నోచుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి వలసలు వెలుతున్నారు.చాల గ్రామాల్లో బీసీ,ఎస్సీ కాలనీల్లో ఎక్కువగా మంది వలసబాట పట్టారు .

# అస్పాకుల్లా ఖాన్ త్యాగం దేశభక్తికి స్ఫూర్తిదాయకం

– ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు అస్పాకుల్లా ఖాన్ జయంతి

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 22, ప్రభాతవార్తః**



అస్పాకుల్లా ఖాన్ త్యాగం దేశభక్తికి స్ఫూర్తి దాయకమని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా అన్నారు. బుధవారం అస్పాకుల్లా ఖాన్ జయంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అధ్యక్షులు టి అమీర్ బాషా ఆళ్లగడ్డ మున్సిపాలిటి పరిధిలోని పడకండ్ల కెపిజి హైస్కూల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా టి అమీర్ బాషా మాట్లాడుతూ అస్పాకుల్లా ఖాన్ త్యాగం దేశభక్తికి స్ఫూర్తిదాయకం అన్నారు. హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ సంస్థంటి రాంప్రసాద్ బిస్మిల్లాతో కలిసి విప్లవాత్మక ప్రణాళికలతో బ్రిటిష్ వారిని గడగడ లాడించిన పోరాటయోధుడు అస్పాకుల్లా ఖాన్ అన్నారు. మాతృదేశమా సదా నీకు సేవచస్తూనే ఉంటానని తనకు తానే ఉరితాడును ముద్దాడి మెడకు వేసుకున్న నవయవ్వన పోరాటయోధుడు అస్పాకుల్లా ఖాన్ అన్నారు. దేశభక్తితో యువకులలో స్వాతంత్ర్య కాంచన రగిలించిన ప్రేరణ ఆయన జీవిత చరిత్ర స్ఫూర్తినిస్తాయని తెలిపారు.

# వలసలపై.. ప్రత్యేక దృష్టి సారించండి..!

– ఉపాధి హామీ పథకంను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.. – మండల మీట్‌లో సభ్యుల డిమాండ్..



కోసిగి, అక్టోబరు 22, ప్రభాతవార్త : జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన కోసిగి మండలంలో వలసలు అధికమయ్యాయని, ఈ వలసలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఉపాధి కల్పించే దిశగా పనులు చేయాలని మండల సభ్యులు డిమాండ్ చేసారు.. బుధవారం కోసిగి సర్వసభ్య సమావేశం ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన, ఇంచార్జీ ఎంపీడీవో ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతిపై చర్చించడం జరిగింది. ఎంఈవో బాలయ్య మాట్లాడుతూ మండలం కొత్తగా ఉపాధ్యాయులు వచ్చార న్నారు. మండలంలో ఉపాధ్యాయుల కొరత తీరే అవకాశం ఉందన్నారు.. కాగా పాఠశాలల్లో పిల్లలు తక్కువగా ఉన్నారని చాలామంది పిల్లలుతమ తల్లిదండ్రుల వెంట వలసలు వెళ్లారని వీరిని గుర్తించి పాఠశాలలో్ల చేర్పించాలని మండల సభ్యులు కోరారు.. తప్పకుండా వలస వెళ్లిన పిల్లలను గుర్తించి వారి గురించి ఉన్నతాధికారులకు తెలిపి తిరిగి పాఠశాలలో్ల చేరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు..జిల్లాలో ఎక్కడ లేని విధంగా కోసిగి మండలంలో వలసలు జోరుగా సాగుతుండ డంతో గ్రామాలన్నీ ఖాళీ అవుతున్నాయని సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు.. ఇందుకు సంబందించి ఎంపీపీ లవకుశ ఈరన్న మాట్లాడుతూ వలసలు నివారించాలంటే వారికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు.. దీంతో ఉపాధి ఎపిఓ ఖాలీక్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి పనులు పెడుతున్నట్లు తెలిపారు.. అంతేకాక ఈ ఉపాధి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే తప్ప కుండ వలసలు నివారించవచ్చని అన్నారు.. అయితే ఈ విషయంలో ప్రభుత్వం గుర్తించి తమకు ఆదేశాలు జారీ చేయాల్సి ఉందన్నారు.. ఇక గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి తిమ్మరాజుకు సూచించారు. గ్రామాల్లో పంట నమోదు చేయించుకోని వారు వెంటనే వారు పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి వరప్రసాద్ తెలిపారు..ఇక మండలంలో ఉన్న పలు చెరువులనునింపాలని నదిలో నీరు వృధాగా వెళ్తుతోందని సభ్యులు తెలిపిన విషయంతో ఎల్‌ఎల్‌సి ఏఈ మాట్లాడుతూ ఇంత వరకు నిర్మించినచెరువులను నీటిపారుదల శాఖ తమ శాఖ దిగువ కాలువ పరిధిలోకి ఇవ్వలేదని, దీంతో తాము చెరువులను నింపడం సాధ్యం కాదని ఎల్‌ఎల్‌సి ఏఈ వివరించారు. అనంతరం ఇంచార్జీ ఎంపీడీవో ఈశ్వరయ్యస్వామి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ది సంపద సృష్టిపై ఆదోనిలో సర్పంచ్‌లకు రెండు రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు.. అలాగే శ్రీకాళహస్తీలో కూడా మూడు రోజుల పాటు అందరికి ప్రభుత్వం తరుపున శిక్షణ ఉంటుందని ఇందుకు మండలం లోని ప్రతి సర్పంచ్ హాజరు కావాలని కోరారు. మండల తహాశీల్దార్ వేణుగోపాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, పిఆర్ ఏఈ మాలిక్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి బాయ్, కాత్యాయిని, ట్రాన్స్‌కో ఏఈ వీరేష్, వైద్యసిబ్బంది శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ స్వరూప్‌కుమార్, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## పాతళగంగ ఏర్పాట్ల పరిశీలన



శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 22, ప్రభాతవార్త : కార్తికమాసోత్సవాల ఏర్పాట్లలో భాగంగా బుధువారంనాడు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లపై ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు అదికారులతో కలసి పాతళగంగ,గంగధర మండపం,పుష్కరిణీ తదితర ప్రదేశాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈవో మాట్లాడుతూ కార్తికమాసంలో భక్తులు అధిక సంఖ్యాలో పుణ్యస్నానాలాచరిస్తారని అన్నారు.పరిసరాలను ఎప్పటికప్పుడు శుబ్రం చేస్తుండాలని పారిశుధ్య విభాగంను అదేశించారు. పాతళగంగ వద్ద బ్యారికేడింగు,విధ్యుధీకరణ,ఈత నిపుణులను, శౌచాలయాలను తదితర ఏర్పాటు సరిగా ఉండాలని చెప్పారు.గంగధర మండపం, నందిమండపం వరకు కోటి దీపోత్సవానికి తగు ఏర్పాట్లు ఉండలన్నారు.పుష్కరిణిలో కూడా ప్రతీ సోమవారం మరియు పౌర్ణమినాటి జరిగే లక్షదీపోత్సవం–పుష్కరిణీ హారతీ కార్యక్రమాలు పకడ్బందిగా ఉండాలన్నారు. ఈ పరిశీలనలో ఈఈ నరసింహారెడ్డి, ఏఈఓ బి.మల్లికార్జునరెడ్డి,శ్రీశైలప్రభ సంపాదకులు డా.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## చిరుమాన్‌దొడ్డి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలి



ఆస్పరి, అక్టోబరు 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని చిరుమాన్‌దొడ్డి, శంకరబండ గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుదవారం శంకరబండ సచివాలయం వద్ద ధర్నా చేసి పంచాయితీ కార్యదర్శి శ్రీనువాసులు కు వినతి పత్రం అందజేశారు. మండల నాయకులు రంగస్వామి మాట్లాడుతు చిరుమాన్‌దొడ్డి గ్రామంలో డ్రైనేజీ కాలువలో చెట్లు మొలిచి పూర్తిగా మట్టి కూరుకొని పోవడంతో మురికి నీరు రోడ్డుపైకి రావడంతో గుంతలు ఏర్పడ్డమే కాక ధుర్గంధం వెదజల్లుతున్నదని ఆయన తెలిపారు. గ్రామంలో వీధిలైట్లు లేవని, పారిశుధ్యం పనులు పూర్తిగా స్థంభించి పోయాయన్నారు. ప్రభుత్వం ఇళ్ళులేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలని అలాగే వెంటనే రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని వారు కోరారు. నాయకులు రామాంజనేయులు, రాజు, రవి. బాష, మల్లికార్జున, చంద్ర, లింగన్న పాల్గొన్నారు.

## నేటి నుండి 30 వరకు ఆధార్ క్యాంపు

పాములపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త: నేటి నుండి 30వ తేది వరకు పాములపాడు శారదా స్కూల్ నందు అధార్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడిఓ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల అంగన్‌వాడీ చిన్నారులకు, విద్యార్థులకు అధార్‌కార్డు లేనివారు. అధార్ కార్డు సవరణలు తదితర వాటిని ఆధార్ క్యాంపులో సరిచేసుకొని ఆధార్‌కార్డు పొందాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడివో కోరారు.

## అమడగుంట్లలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



కోడుమూరు,అక్టోబర్ 22, ప్రభాతవార్త : కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామ మాజీ మండల ఉపాధ్యక్షులు దివంగత బోయ పెద్దయ్య 7వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ముందుగా కుటుంబ సభ్యులు దివంగత పెద్దయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సినియర్ రాజకీయ నేత, రిటైర్డు ఇరిగేషన్ ఇంజనీర్ ఉన్నతాధికారి అమడగుంట్ల క్రిష్ణారెడ్డి సహకారంతో కర్నూలు కిమ్స్ హాస్పిటల్ వారిచే గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య గుండె,కంటి వైద్య శిబిరాలు విజయవంతం అయ్యాయి. పెద్దయ్య తనయుడు బోయ రాజశేఖర్,నాగమద్దిలేటిల ఆధ్వర్యంలో సాగిన ఉచిత వైద్య శిబిరంకు గ్రామంలో 140 మంది వివిధ రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 50 మందికి గుండె వైద్యంకు సంబంధించిన వ్యాధులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అదే విధంగా 40 మందికి కంటికి సంబంధించిన పరీక్షలు,20 మందికి టుడికో పరీక్షలను నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు ఎం.మదన్ గోపాల్, గ్రామ పెద్దలు గోపాల్‌రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ మోదీన్ పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడాపోటీలను ప్రారంభించిన ఎంపిడిఓ, ఎంఈవో



పాములపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త: ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలను పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్ నందు ఎంపిడివో చంద్రశేఖర్, ఎంఈవో బాలాజీ నాయక్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పద్మావతీలు రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. వివిధ గ్రామాల పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఎంపీడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే క్రీడాకోటా కింద ఉద్యోగ అవకాశాలు కూడ ఉన్నాయన్నాని సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలు కూడ క్రీడాకారులకు ప్రాధాన్యత ఉంటుందని మంచిగా క్రీడల్లో రాణించి పాఠశాలకు పేరుతేవాలని విద్యార్థులకు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ డివిజన్‌స్థాయి క్రీడలకు ఎంపిక చేశారు. కబడ్డీ బాలుర అండర్–17 లింగాల జడ్పీహెచ్ స్కూల్, అండర్–14 తుమ్మలూరు, కబడ్డీ బాలికలు అండర్–17 జాయింట్ విన్నర్స్ పాములపాడు, లింగాల, అండర్–14 పాములపాడు, బాడ్మింటన్ అండర్–17, 14, మోడల్‌స్కూల్, బ్యాడ్మింటర్ అండర్–14, 17 తుమ్మలూరు, చెస్ అండర్–14, 17 మోడల్ స్కూల్, యోగా అండర్–17 తుమ్మలూరు, అండర్–14 వేంపెంట, అథ్లెటిక్స్ షాట్‌పుట్ మిట్టకందాల 200 మీటర్స్ 1, 2 స్థానాలు లింగాల, బాలికలు 100 మీటర్స్ 1, 2 స్థానాలు పాములపాడు ఎంపిక చేసినట్టు పీడీ రాజశేఖర్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు రవి, శ్రీను, సోమశేఖర్, రామకృష్ణ, నాయుడు, షంషుద్దిన్, ద్రాక్షాయని మల్లికలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు



హాలహర్వి, అక్టోబరు 22, ప్రభాతవార్త; బాపురం గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ వరలక్ష్మీ తెలిపారు. బుధవారం బాపురం గ్రామంలో ఆమె పర్యటించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. లింగాయతీ కాలనీలో ఈశ్వర దేవాలయానికి వెళ్లే దారిలో డ్రైనేజీ కాలువ లేక రోడ్డుపై మురుగునీరు నిల్వ ఉండడంతో రోడ్డు చిత్తడిగా మారిందని గ్రామస్తులు ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ఎంపీడీఓ వరలక్ష్మీ మాట్లాడుతూ సీసీ రోడ్డు ఎత్తు పెంచి మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాగునీటి సమస్య తలెత్తకుండా పైపులైన్ లీకేజీ మరమ్మతులు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈఓపీఆర్‌డీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓంప్రకాష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కలెక్టర్‌కార్యాలయం వద్ద చేపట్టినధర్నా జయప్రదం చేయాలి



పగిద్యాల, అక్టోబరు 22 ,ప్రభాతవార్త : రైతుల సంక్షేమం దృష్టిలో వుంచుకుని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ కోరుతూ గురువారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మొక్కజొన్న రైతులు పాల్గొని జయప్రదం చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ ఫిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని లక్ష్మాపురం అంచవద్ద రైతులు ఆరసుకున్న మొక్కజొన్న విత్తనాలను పరిశీలించారు.అతివృష్టి, అనావృష్టివల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. గత యేడు వరి, మొక్కజొన్న మినుములు పత్తి, మిర్చి ఉల్లి, కంది, సెనగ పంటలు చేశారనీ, ఎకరాకు రూ. 3వేలు నుండి లక్షరూపాయలు అప్పుతెచ్చి పంటలను సాగుచేశారన్నారు. జిల్లాలో లక్షఎకరాలల్లో సాగుచేశారనీ, ఆగస్టు నెల నుండి భారీగా వర్షాలు పడటంతో చేతికి వచ్చిన పంట నీళ్ల పాలుకాగా కొంత చేతికి వచ్చినా అమ్ముదామంటే మొక్కజన్న క్వింటాల్ రూ.1700లు నుంచి రూ. 2000లు ధరకు వ్యాపారస్తులు కొంటున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 2400లు మద్దతు ధర రైతులకు అందేపరిస్థితి లేదన్నారు. ఎంపిలు, ఎంఎల్ఏలు జిల్లా మంత్రులు జిల్లా కలెక్టర్ జొక్యం చేసుకుని సిఎం దృష్టికి తీసుకెళ్లి అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా క్వింటాలు రూ. 2400లు కొనుగోలు చేయాలనీ కోరుతూ గురువారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మొక్కజొన్న రైతులు పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. రైతులు బాబు, పాపన్న, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కర్ణాటక డిప్యూటీ సీఎం

– సాదరంగా ఆహ్వానించిన పీఠాధిపతి – డిప్యూటీ సీఎంకు ప్రత్యేక ఆశీర్వాదాలు

మంత్రాలయం, అక్టోబరు22, ప్రభాతవార్త;



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్ బుధవారం మంత్రాలయంకు విచ్చేశారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని మంగళహారతులు ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి పీఠాధిపతి ప్రత్యేక మెమోంటో, ఫల, పుష్ప, మంత్రాక్షింతలతో ఆశీర్వదించారు.

## ప్రతి ఒక్కరు అక్షరాలు నేర్వాలి



క్రిష్ణగిరి, అక్టోబరు 22, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు అక్షరాలు నేర్వాలని అందరికి నేర్పించాలని యం.పి.డి.ఓ మోహన్‌కుమార్,ప్రాజెక్టు ఆఫీసర్ ప్రతాప్,ఏ.పి.ఓ నాగసులోచన అన్నారు.బుధవారం రోజు మండల కేంద్రంలో స్త్రీశక్తి భవనంలో ఉల్లాస్ అక్షర కార్యక్రమంలో వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమును నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాజంలో చదువు రావాలన్నారు.చదువు లేకపోతే వింత పశువుతో సమానం అన్నారు.ప్రతి ఒక్కరు బాధ్యత గా చదువురాని వారికి చదువు ఒక్క ఆవశ్యకతను వివరించాలన్నారు.అందరికి విద్య అంది తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు.వివిధ గ్రామాల్లో 1260 మంది నిరక్షరాస్యులకు విద్యనుఅందించాలన్నారు. అక్షరా స్యులుగా మార్చడానికి కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ ఫీల్డు అసిస్టెంట్స్,ఉల్లాస్ ఫేస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మొక్క జొన్నను మార్పెడ్‌ద్వారా కొనుగోలు చేయండి



నంద్యాల, అక్టోబరు 22, ప్రభాతవార్తప్రతినిధి : మొక్క జొన్న పంట కేంద్రాలు ప్రకటించిన కూడా కనీస మద్దత్తు ధరకన్న రూ 600 తక్కువగా ఉన్నందున మొక్క జొన్న మార్కెఫెడ్ కోనుగోలు చేయాలని మొక్క జొన్నసోయాబిన్ సజ్జ పంటలకు కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులనుఆదుకోవాలని వైసిసి రైతుశిబాగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, నంద్యాల జిల్లా అద్యక్షులు మహేశ్వరరెడ్డి అన్నారు. బుదవారమువారు జిల్లా కలెక్టరును కలిసి వినతి పత్రము అందించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ జిల్లాలో సాగు చేసిన ప్రదాన పంటలై మొక్క జొన్న సోయాబిన్ సజ్జపంటలకు కనీస మద్దత్తు ధర (ఎంయస్‌పి) కంటే తక్కువ ధర వుందన్నారు. రాష్ట్ర మొత్తం లో మొక్క జొన్న 4లక్షల ఎకరాల్లో సాగు జరిగితే నంద్యాల జిల్లాలో 1.59లక్షల ఎకరాలు సాగు జరిగిందన్నారు. మొక్క జొన్న పంట గత నెల రోజులుగా కోతలు జరుగుతున్నాయని పంటకు ధర మాత్రము రూ 1800 మాత్రమే లబిస్తుందన్నారు. 2025=2026కు కేంద్రము ప్రకటించిన మొక్క జొన్న పంటకు కనీస మద్దత్తు దర ప్రకారము రూ 2400కాని క్వింటాలుకురూ 600దర తక్కువగామార్కెఫెడ్ కొనుగోలు చేయాలని ప్రభుత్వాని డిమాండు చేస్తున్నామన్నారు.

## ప్రమాదకరంగా బోటులో భక్తుల తరలింపు



కొత్తపల్లె, అక్టోబర్ 22, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం సోమశిల నుంచి సంగమేశ్వరానికి భక్తులకు ప్రమాదకరంగా కృష్ణానదిపై తరలిస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో గాలి తీవ్రతకు అలలు ఎగిరిపడుతున్నా ప్రమాదకరంగా ప్రయాణం కొనసాగిస్తున్నారు. బుధవారం ఓ భక్తుడు బోటు ఎక్కెందుకు వెళ్తుండగా అలల తీవ్రతకు బోటు కదిలి బోటులో కిందపడ్డారు. సోమశిల బోటు నిర్వాహకులు ఐదు మంది భక్తుల నుంచి సోమశిల నుండి సంగమేశ్వరానికి చేరవేసేందుకు రూ.3500 లు వసూలు చేశారని భక్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్తీకమాసం ప్రారంభం కావడంతో సంగమేశ్వరానికి భక్తులతాకిడి పెరిగింది. భక్తులు వచ్చి సంగమేశ్వరం దర్శించుకుంటున్నారు.

## రెండు లారీలు ఢీ డ్రైవర్, క్లీనర్‌లకు గాయాలు



కొలిమిగుండ్ల, అక్టోబర్ 22, ప్రభతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గుహాల వద్ద రెండు లారీలు ఢీకొనడంతో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్లితే హైదరాబాద్ నుండి కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ టీజీ07వి6677 లారీ దేవప్ప అనే డ్రైవర్ ఐరన్ ప్లేట్లలోడ్‌తో వస్తు బెలుంగుహాల వద్దకు వచ్చేసరిగా అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ బెలుంగుహాల వద్ద తన లారీనీ కంట్రోల్‌చేసుకోలేక ఎదురుగా వస్తున్న కెఏ34సి 5876 లారీని ఢీకొనగా డ్రైవర్ బసీరెడ్డి రాజేశ్వర్ రెడ్డికి కుడికాలు, ఎడమచేతికి రక్తగాయాలు అయ్యాయి. గాయపడిన డ్రైవర్ రాజేశ్వర్‌రెడ్డిని అవుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాజేశ్వర్‌రెడ్డి భార్య బసిరెడ్డి నాగరత్న ఇచ్చిన ఫిర్యాదుమేరకు టీజీ 07వి6677 లారీ డ్రైవర్ దేవప్పపై కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి కొలిమిగుండ్ల సిఐ, ఎస్‌ఐలు చేరుకొని ట్రాఫిక్‌కు ఎలాంటి అవంతరాలు లేకుండా చేశారు.

## ఓటరుల జాబితాలో తప్పుఒప్పులను సరిచూసుకోండి



ఆత్మకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : శ్రీశైలం నియోజకవర్గంలో ఓటర్ల జాబితాపై తప్పు ఒప్పులను సరిచూసుకునే విదంగా రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు ముందుండాలని ఆత్మకూరు తహాశీల్దార్ రత్నరాధిక అన్నారు. బుధవారం పట్టణం లోని తహశీల్దార్ కార్యాలయంలో వివిద పార్టీల రాజకీయ నేతలు టిడిపి, వైసిపి, సిపిఎం, సిపిఐతో పాటు ఇతర ప్రజా సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన యువతి, యువకులకు ఓటు హక్కులపై అవగాహన కల్పించే విదంగా చొరవ తీసుకోవాలని అన్నారు. త్వరలో జరగబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటరు జాబితాలో ఉన్న వివరాలను సరిచూసుకునే విదంగా ఓటర్లకు ప్రధాన అంశాలలో సమావేశాలు కల్పించాలని తెలియజేశారు. ఓటు ప్రాముఖ్యతపై నమోదు చేసుకోవాలని వివరించారు. మృతి చెందిన ఓటర్లను గుర్తించే విదంగా వివరాలు సేకరించాలని తెలిపారు. ఫారమ్ 8 ద్వారా పోటో, మొబైల్ నెంబరు, పేరు, పుట్టినతేది వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. తప్పు ఒప్పులు ఉన్న వివరాలను ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకోని వస్తే వాటిని సరిచూసే విదంగా ఎన్నికల అధికారులు ఓటర్ల జాబితాను సరిచేయడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల అధికారిణి రమణమ్మ, ఎస్‌ఏ వెంకటరమణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి.వేణుగోపాల్, వైసిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్‌మీర్, సిపిఎం రణదీర్, సిపిఐ ప్రతాప్, పాల్గొన్నారు.

## త్రాగు నీటి కోసం ఖాళీ బిందెలతో కోడ్డెక్కిన మహిళలు

ఆలూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన అలూరులో నాలుగవ వార్డులోని వడ్డే కాలనీలో గత 25 రోజుల నుండి త్రాగునీరు రాకపోవడంతో కాలనీలోని మహిళలు ఆగ్రహంతో ఖాళీ బిందెలతో గుంతకల్ చెక్‌పోస్ట్ దగ్గర ధర్నా రాస్తారోకో నిర్వహిం చడంతో ట్రాఫిక్ గంటల పాటు స్థంభించి పోయింది. వీరికి మద్దతు ఇచ్చిన సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి హానుమంతు, మైనా మాట్లాడుతు పట్టణంలోని వడ్డెకాలనీ తోపాటు పలు వార్డులలో 15 నుండి 20 రోజులకు ఒకసారి మంచి నీళ్ళు వస్తున్నాయని ఇలా రావడం వలన ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయిన పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. నీరు రాకపోవడంతో నీళ్ళను కొని తాగాల్సి వస్తుందని దీంతో పేదలు కొనలేని పరిస్థితి దీంతో మహిళలు రోడ్డెక్కారని ఇప్పటి కైన ఆర్‌ధభ్ల్యూఎస్ అధికారులు, గ్రామ పంచాయితీ స్పందించి వెంటనే పరిష్కారించాలని, మేజర్ పంచాయితీ సర్పంచ్ ంచాయితీ కార్యదర్శిల మధ్య సమన్వయం లేక పోవడంతో నీటి కష్టాలు వచ్చాయని, దీనిపై సిపిఎం పార్టీ అనేక సార్లు ఆందోళనలు చేపట్టి ఎంపిడివో దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని వారు తెలపారు. ఇప్పటికైన పాలకులు అధికారులు స్పందించి వారానికి రెండు సార్లు నీరు వచ్చేలా చూడాలని, అలాగే డ్రైనేజీ నీటితో కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆర్‌ధభ్ల్యూఎస్ డిఈ, ఏఈ వచ్చి నీరు సక్రమంగా వచ్చేలా అన్ని చరయలు తీసుకుంటామని మహిళలకు హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. సిపిఎం నాయకులు షాకీర్, ఈరన్న, విటల్, పరమేష్‌గౌడ్, వెంకటేష్, నారాయణ, ఐద్వా నాయకురాలు షకుంబీ, రాదా, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆదోని డిపో ముందు ఎన్‌ఎంయూఏ నాయకుల ధర్నా



ఆదోనిలీగల్, అక్టోబరు22, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయూఏ) నాయకులు బుధవారం ధర్నా చేపట్టారు. ఎన్ఎంయూఏ డిపో ప్రెసిడెంట్ ఎల్.బసవరాజు, గ్యారేజ్ వైస్ ప్రెసిడెంట్ ఏజెస్, డిపో కార్యదర్శి టి.రామలింగప్ప మాట్లాడుతూ చాట్ కౌన్సెలింగ్ చేయాలన్నారు. రద్దు చేసిన బెంగళూరు సర్వీసులను యధావిధంగా నడపాలన్నారు. ట్రాఫిక్ ఇన్‌చార్జిని మార్చాలన్నారు. గ్యారేజ్ సమస్యలు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హోళగుంద మీదుగా తిరిగే సర్వీసులను రోడ్డు బాగా లేనందువల్ల ఆలూరు–ఎల్లార్తి మీదుగా హోళగుంద బస్సు సర్వీసులను నడపాలన్నారు. గురువారం కూడా ఈ ధర్నా చేపడతామన్నారు. నాయకులు నాగరాజు, ఖాతాల సాహెబ్, కాజాహుసేన్, బాలకృష్ణ, హేమలత, మీనాఓఇ, లక్ష్మి, గాయత్రి, హనుమంతు, అబ్దుల్లా పాల్గొన్నారు.

## అస్పాకుల్లా ఖాన్ త్యాగాలు ఎంతో ఆదర్శం



ఆళ్లగడ్డ, అక్టోబరు 22, ప్రభాతవార్త: దేశం కోసం ప్రాణాలర్పించిన దేశభక్తుడు, అమరవీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు అస్పాకుల్లా ఖాన్ జీవితం ఎంతో ఆదర్శమని జేఏసీ కన్వీనర్ బీరువాల బాషా, అల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ నాయకులు సాంబశివుడులు తెలిపారు బుధవారం అస్పాఖుల్లా ఖాన్ 125వ జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని జేఏసీ కార్యాలయంలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో ఉరికంభం ఎక్కిన అమరవీరుడు అస్పాకుల్లా ఖాన్‌అన్నారు. దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటీష్ పాలకులపై విప్లవశంకారావం పూరి ంచారన్నారు.ఆయన చిన్న వయసులోనే తల్లి నుండి సాహిత్య అభిలాష పెంచుకొని ఉర్దు కవిగా రూపొందారని విద్యార్థి దశ నుండే బ్రిటీష్ ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన పారాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను తన కవితల్లో వ్యక్తం చేశారన్నారు. మాలల సంక్షేమం అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెన్నెం సుధాకర్, హక్కుల సంఘం నాయకుడు గౌస్, రాష్ట్ర మాలమహానాడు నాయకులు చక్రవర్తి, నంద్యాల జిల్లా ఇంచార్జీ చంద్రశేఖర్, జయరాముడు, జేఏసీ సభ్యులు నూర్ బాష, బైజాన్, బైంగన్, మిర్చి షాషా వలి, యాదవ సంఘం నాయకులు నరసయ్య, సుబ్బయ్య, సామాజిక కార్యకర్త, న్యాయవాది చింతకుంట వలి, అఖిల బారత రజక సంఘం నాయకులు అమడాల రమణ, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు జాన్‌వెస్లీ పాల్గొన్నారు.

## శక్తియాప్ సేవలను సద్వినియోగం చేసుకోండి



కర్నూలు విద్య, అక్టోబర్ 22, ప్రభతవార్త: శక్తియాప్ సేవలను సద్వినియోగంచేసుకొని మహిళలు, విద్యార్థినిలు అపత్కాలంలో రక్షణ పొందవచ్చని శక్తి టీమ్ కర్నూలు సబ్‌డివిజన్ సభ్యులు దేగ శ్రీనివాసులు, వై మద్దిలేటిలు అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాల మేరకు సిఐ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల యందు విద్యార్థినిలకు శక్తియాప్‌పై అవగాహ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం నగర పరిధిలోని సంతోష్‌నగర్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శక్తియాప్ మహిళలకు విద్యార్థినిలకు అపత్కాలంలో రక్షణగా నిలుస్తుందన్నారు. అత్యవసర సమయాల్లో వాట్సాప్ నం.7993485111 కాల్‌చేసినా మేసేజ్ చేసినా పోలీసులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపడతారన్నారు. కార్యక్రమంలో కర్నూలు సబ్ డివిజన్ శక్తిటీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా షహీదా అష్పాకుల్లా ఖాన్ 125వ జయంతి వేడుకలు

నంద్యాల హాస్పటల్,అక్టోబరు 22,ప్రభాతవార్త:



స్తానిక మౌలానా అబుల్ కలాం అజాద్ సర్కిల్ నందు ఆలిండియా బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ వారి పిలుపు మేరకు ఎస్టీ, ఎస్సీ, బీసీ, క్రిష్టియన్, ముస్లీం మైనార్టీల ఐక్యవేదిక కన్వీనర్ కడియం సాంబశివుడు, కో కన్వీనర్ మస్తాన్ ఖాన్ ఆధ్వర్యంలో షహీద్ అష్పాకుల్లాఖాన్ 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లీం జేఏసి గౌరవ అధ్యక్షులు ఎస్ఎండీ అబులైన్ రెండు రాష్ట్రాల క్రిష్టియన్ జేఏసీ ప్రధాన కార్యదర్శిఫాస్టర్ జానయ్య మన్నెం ముఖ్య అతిథులుగా, ఎస్డిపిఐ ఎజాజ్ హుస్సేన్ అధ్యక్షులుగా వ్యవహారించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని షహీద్ అష్పాకుల్లాఖాన్ త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వలసవాద వ్యతిరేక ఉద్యమం లౌకిక స్వభావంతో మతసామరస్యంతో ప్రయాణించిందని, హిందూ ముస్లీం ఐక్య పోరాటానికి ప్రతీకగా తెలియజేయడానికి అష్పాకుల్లాఖాన్ జీవితమే గొప్ప ఉదాహారణ అని వక్తలు తెలిపారు. మౌలానా రహమతుల్లా, ఎస్డిపిఐ మజీద్‌ఖాన్, జాకీఉల్లా, బీసీ సంఘం నాయకులు గంటా వెంకటనరసయ్య యాదవ్, ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు ఇండ్ల వెంకటరమణ, దేవ భక్తుడు, పీస్ ఫౌండేషన్ నూర్ రిజ్వాన్, ఆలం, ముర్షద్,ఏఐఎంఐఎం పార్టీ అయ్యూబ్ వసీం, ముస్లీం హాక్కుల పోరాట సమితి గులాబ్,రకాటే మాబాష, ఖాజాబాబా పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో సమస్యలు పరిష్కారించాలి

నందికొట్కూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :



పట్టణంలోని జగనన్న కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వర్‌రావు, ఎస్.ఉస్మాన్‌బాష, కొంగర వెంక టేశ్వర్లు, పి.నాగన్న స్తానికులతో కలిసి మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు మున్సిపాల్టి పరిధిలో కొణిదేల రోడ్డున ఉన్న జగనన్న కాలనీలో రోడ్లు, కరెంట్, నీటి సమస్యను పరిష్కారించాలని చాలాసార్లు అధికార్లకు విన్నవించిన ఎవరు పట్టించుకోవడం లేదని దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని,దాదాపు 2500 మందికి పక్కాగృహాలు మంజూరు చేశారని, కొంత మంది అప్పులు చేసి ఇళ్ళు కట్టుకున్నారని, కంపచెట్లు పెరిగిపోయాయని, రాత్రులందు విధ్యుత్ లేక పోవడంతో విషసర్పాలు సంచరిస్తుండడంతో కాలనీవాసులు ప్రమాదాలకు గురి అవుతున్నారని వారు తెలిపారు. కావున ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే బోర్లు రిపేరి, కోడ్లు, విధ్యుత్ సమస్యలను పరిష్కారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోకారి, మాబాష, నూర్‌బాష, మద్దిలేటి, వెంకటరమణ పాల్గొన్నారు.

# ఘనంగా.. యువజనోత్సవాలు..!

: యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు
: అమ్మాయిలు తమ ప్రతిభను చాటుకోవాలి : ఎమ్మెల్యే గౌరు చరిత
: యువతలో ఉత్సాహం ఉండాలి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి





**కర్నూలు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల, కర్నూలులో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు జిల్లా స్థాయి యువజనోత్సవాలు కోలాహలంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌరు చరితా రెడ్డి, కోడుమూరు శాసనసభ్యుడు బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా అధికారులు, కళాశాల ప్రతినిధులు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతున్నారని, యువజనోత్సవాల వేదికల ద్వారా అమ్మాయిలు తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. యువతలోని సృజనాత్మకతను వెలికి తీయడంలో ఈ ఉత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శాసనసభ్యుడు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ యువతలో ఉత్సాహం, స్ఫూర్తి నింపేందుకు యువజనోత్సవాలు ఎంతో ఉపయోగకరమని, సాంస్కృతిక వైభవాన్ని పెంపొందించడంలో ఇవి దోహదపడతాయని అన్నారు. సెట్కూరు సీఈఓ డా. కె. వేణు గోపాల్ మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో సాంస్క ృతిక ప్రదర్శనలు, వివిధ పోటీలు, ఇన్నోవేషన్‌సైన్స్ మేళా నిర్వహించామని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలైన బృందాలు రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు అర్హత సాధించాయని, రాష్ట్ర స్థాయి విజేతలు జనవరి 12న న్యూ ఢిల్లీలో జరగనున్న జాతీయ యువజనోత్సవాలలో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి గారికి, రవీంద్ర కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. విజేతలు: ఇన్నోవేషన్‌సైన్స్ మేళా విభాగంలో జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీ టీం, జానపద నృత్యం విభాగంలో మల్లికా గ్రూప్ (డా. బి. ఆర్. అంబేద్కర్ గురుకులం, దిన్నదేవరపాడు), జానపద గీతం విభాగంలో నమిత గ్రూప్ (జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ), పెయింటింగ్‌లో జి. కార్తికేయ (సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల), పోయెట్రీలో షైక్ నూర్ జహాన్ (ఉస్మానియా మహిళా కళాశాల), డిక్లమేషన్‌లో టి. కావ్యశ్రీ (లక్ష్మి శ్రీనివాస కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్), స్టోరీ రైటింగ్‌లో వి. పూజిత (జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీ) మొదటి బహుమతులు పొందారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేయగా, పాల్గొన్న కళాకారులకు కూడా ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి యస్. శ్యామ్యూల్ పాల్, జిల్లా ఇంటర్ బోర్డు రీజియనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ లాలెప్ప, జిల్లా పరిషత్ సీఈఓ నాసరా రెడ్డి, జిల్లా టూరిజం అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి, రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు వెయ్యి మంది యువతీ యువకులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

# రచ్చబండ.. కోటి సంతకాల సేకరణ..!



**కర్నూలు అర్బన్ అక్టోబర్ 22 ప్రభాతవార్త:** కల్లూరు 31వ వార్డు నందు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "రచ్చబండ కోటి సంతకాల సేకరణ" కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి మోసపూరిత నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలందరికీ కూటమి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ నాయకుడి ఆలోచన అయినా ప్రజలకు మేలు చేసేలా ఉంటే దాన్ని విజన్ అంటారు. కానీ దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ పేరుతో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్‌పరం చేస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రజలకు మెరుగైన వైద్యం, వైద్య విద్య అందించాలని భావించి రూ. 8 వేల కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కోవిడ్ తర్వాత ఏడు కళాశాలలు పూర్తి చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలోనే ఐదు మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చాం. నిర్మాణాలు పూర్తయినా ఎన్నికల కోడ్‌తో రెండు కళాశాలలు అందుబాటులోకి రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారు. ఇది పేదలకు వైద్య విద్యను దూరం చేయడమే కాకుండా, లక్షల కోట్ల ఆదాయం వచ్చేలా చంద్రబాబు తన బంధువులు, పార్టీ వాళ్లకు కళాశాలలను హస్తగతం చేయడానికి కుట్ర చేస్తున్నారనీ తెలిపారు. కూటమి నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు పేదలకు వైద్య విద్య దూరం అవుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాల్సిన కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తే ప్రజలకు వైద్యం కూడా దూరం అవుతుంది. మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో నిర్వాహణ చేస్తామంటే వైద్య కళాశాలల నిర్వహణ బాధ్యత నుంచి ప్రభుత్వం పరోక్షంగా వదిలించుకుని, ప్రైవేట్ వాళ్లకు వైద్య విద్యను అప్పగించడమే చంద్రబాబు తీరు అని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలిసి అందజేస్తాం అని తెలిపారు. సీఎం చంద్రబాబు కుట్రలకు అడ్డుకట్ట వేసే బాధ్యతను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకుందనీ. ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, యువత, రాజకీయాలకు అతీతంగా పార్టీలు పాల్గొనాలని కోరుతున్నామని, అందరూ కలిసికట్టుగా వుండి ప్రభుత్వం మెడలు వంచుదామని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్పొరేటర్లు, వార్డులోని సభ్యులు, అనుబంధం విభాగాల వివిధ హోదాల్లో ఉన్నవారు, ప్రజలు పాల్గొన్నారు..

# బీసీల రిజర్వేషన్ల గురించి మాట్లాడే హక్కు వైసీపీ నాయకులకు లేదు

కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 22 ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్ కర్నూలు లో అన్నారు. కర్నూలు లోని నాగేశ్వరరావు యాదవ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సంఘం దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు షణ్ముఖంతో పాటు బీసీ నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై బీసీలు ఆందోళనలు చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించారని కొందరు కుట్ర చేసి రిజర్వేషన్లు అందకుండా చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు 26 శాతం నుంచి 34 శాతానికి రిజర్వేషన్లు పెంచారని తెలిపారు. వైసీపీ నాయకులు బీసీ రిజర్వేషన్లపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో పాటు కొన్ని అమలు చేశారన్నారు. షణ్ముఖం మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అవిర్భావమే బీసీల అభివృద్ధి కోసం అన్నారు. కూటమి ప్రభుత్వం లో బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ నేతలు రాంబాబు, సుజాత, కృష్ణాజీరావు, శివన్న, గణేష్, బీసన్న ఈశ్వరయ్య, రాజశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత పరిష్కారం కోసం సీఎం దృష్టికి తీసుకెళ్తా ..

ఆదోని అక్టోబర్ 22 ప్రభాతవార్త :



ఆదోని ప్రజల దాహార్తి తీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ శాశ్వత పరిష్కారం కోసం సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ బీటి నాయుడు అన్నారు. బుధవారం ఆదోని బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ తాత్కాలిక మరమ్మత్తు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటి నాయుడు మాట్లాడుతూ బసాపురం ఎస్ఎస్ ట్యాంకు జారిపోయి పూర్తిస్థాయిలో నీటి నిల్వ చేయని దుస్థితిలో ఉంది కావున ప్రస్తుతం అధికారులు రూ.1.20 లక్షలతో తాత్కాలిక మరమత్తు పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ట్యాంక్ శాశ్వత పరిష్కారం కోసం అధికారులు రూ. 70 కోట్లతో మరమ్మత్తులకు నివేదికలు సిద్ధం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు. బిజెపి నాయకులు విట్టా రమేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయ్, కౌన్సిలర్ సురేష్, డి ఈ వెంకట చలపతి, ఏఈ బ్యూలా సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

**చిప్పగిరి, అక్టోబర్, 22, ప్రభాతవార్త :** కార్యకర్తల సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ధ్యేయమని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. బుధవారం ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి నివాస గృహం ముందు సీఎం రిలీఫ్ ఫండ్ వైకుంఠం జ్యోతి చేతులమీదుగా అందజేశారు. చిప్పగిరి మండలంలోని ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను చిప్పగిరి మండలం టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండల కన్వీనర్ వైకుంఠం వెంకటేష్ , ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిసి అధ్యక్షులు నగర దోన కేష్టప్ప, చిప్పగిరి టిడిపి సీనియర్ నాయకులు కొండా రామాంజనేయులు, అశోక్ యాదవ్ చేతుల మీదుగా నగరదోన లక్ష్మీదేవి, కేసరి సుంకమ్మ, వడ్డే రామాంజని లబ్ధిదారులుకు రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దనే పార్టీ ప్రతి కుటుంబానికి ఆదరణగా అండగా నిలుస్తుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తల కోసం పార్టీ కోసం పనిచేసే వారి కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి వారికి కృషి చేస్తున్నట్లు తెలిపారు..కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఆదోని మండల పరిషత్ పరిధిలో.. రాజకీయ పరిణామం

: ఆదోని ఎంపీపీ పై అవిశ్వాసం విరిగిపోయింది
: కోరం సరిపడా.. సభ్యులు హాజూర్ కాలేదు..
: ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్



**ఆదోని రూరల్ అక్టోబర్ 22 ప్రభాతవార్త.** ఆదోని ఎంపీపీపై ప్రతిపక్షం పెట్టిన అవిశ్వాస తీర్మానం విరిగిపోయింది. బుధవారం అవిశ్వాస తీర్మానం చర్చించేందుకు జరిగిన సమావేశంలో కోరం సభ్యుల కొరత ఏర్పడింది. సరిపడా సభ్యులు హాజరుకాలేకపోవడంతో సమావేశాన్ని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ రద్దు చేసినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదోని మండలంలో మొత్తం 29 మంది ఎంపీపీలు ఉన్నాయన్నారు. అందుకుగాను రెండు బై మూడు వంతు కోరం సభ్యులు హాజరు కావాల్సి ఉందన్నారు. వైసిపి నేతలు పెట్టిన అవిశ్వాస తీర్మానానికి సరిపడా సభ్యులు హాజరు కాలేదన్నారు. అవిశ్వాసాన్ని నెగ్గించుకునేందుకు 19 మంది హాజరు కావాల్సి ఉండగా కేవలం 16 మంది హాజరయ్యారు అన్నారు. మిగతా సభ్యుల కోసం 12 గంటల వరకు వేచి చూసిన ఫలితం లేకపోవడంతో అవిశ్వాసం విరిగిపోయినట్లు వెల్లడించామన్నారు. అయితే ఆదోనిలో 26 మందికి ఎన్నికలు జరగగా ఇందులో ఇద్దరు మృతి చెందారు. మరొకరు పదవికి రాజీనామా చేశారు. మొత్తం 23 మంది ఉండగా 29 మందికి కోరం ఎలా తీసుకుంటారని పలువురు విలేకరులు అధికారులను ప్రశ్నించారు. ఇంచార్జ్ కలెక్టర్ పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం మండలంలో ఎన్ని ఎంపీలు ఉంటాయో వాటిని ప్రతిపాదకంగా.. రెండు బై మూడు వంతు కచ్చితంగా అవిశ్వాసానికి హాజరు కావాల్సి ఉంటుంది అని తెల్పి చెప్పారు. దీనితో, అవిశ్వాస తీర్మానం ఆటోమేటిక్‌గా విరిగిపోయినట్లైంది. ఈ నేపథ్యంలో కూటమి అనుబంధ నాయకుల్లో హర్షాతిరేకం వ్యక్తమైంది. మండల పరిషత్‌లో ప్రస్తుత ఎంపీపీ అనుకూలంగా సమీకరణాలు నిలిచినట్టు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వైసీపీ నేతలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన నికి ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా ముందస్తు పోలీసులు గట్టి బందా బస్సులు నిర్వహించారు.

# ఘనంగా ప్రారంభమైన.. కార్తీకమాస పూజలు





**నంద్యాల, అక్టోబరు 22.ప్రభాతవార్తప్రతినిధి** కార్తీక మాసము అరంభము కావడముతో అన్ని శైవ క్షేత్రాలు పూజలకు భక్తులు క్యూట్టారు. అందు కోసం అన్ని అలయాలు ముస్తాబైనాయి. ముఖ్యంగా నంద్యాల జిల్లా అత్యధికము శైవ క్షేత్రాలు అన్నాయి. అందులో దక్షణ బారత దేశములో ఎంతో పేరున్న అలయాలు శ్రీశైలం, మహానంది ఈ రెండింటికి భక్తులు అదికముగా వచ్చారు. అందులో ఇటీవల శ్రీశైలంకు మన బారత ప్రదాన మంత్రి వచ్చిన అక్కడ పూజలు చేయడము ఉత్తర బారత దేశానికి మన రాయలసీమ ప్రాంతము అంటే ఏమిటో ఒక్క సారిగా గుర్తింనపు లబించినట్లు అయింది. కార్తీక మాసం కోసం మహానంది, శ్రీశైలం అలయాలను పూర్తగా ముస్తాబు చేశారు. ఇవే కాకుండా జిల్లాలో మరో పుణ్యక్షేత్రమైన యాగంటి ,కొత్తురూ సుబ్రమన్యేశ్వర, అలాగే నంద్యాలలోని నవనందులో అతిముఖ్యమైనది ప్రదమ నంది లో కూడా కార్తీ మాసం పూజలకు ముస్తాబు చేయడముతో నంద్యాల మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మానందరెడ్డి బుదవారము కార్తిక పూజల్లో పాల్గొన్ని అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమము కూడా ప్రారంబించారు. అలాగే ఈ పూజల్లో మంత్రి ఫూరూక్ మాజీతో పాటు పాల్గొని కార్తిక మాస పూజలు అరంబించారు అలాగే జిల్లాలో అత్మకూరు వద్ద ఉన్న రుద్రకోటేశ్వర స్వామి క్షేత్రము, అలాగే బండిఅత్మకూరు మండలంలో వెలసిన ఓంకారేశ్వర అలయం, అలాగే గడివేముల మండలంలో వెలిసిన భోగేశ్వర అలయం, బేతంచెర్ల మండలంలోని దర్గా బోగేశ్వర అలయం, ఓర్వకల్లు మండలంలోని కాల్వబుగ్గ, అళ్లగడ్డ మండలంలోని కాశింతల ఇలానంద్యాల జిల్లా ఉన్న శైవ క్షేత్రాలని అన్నింటా భక్తులు క్యూకట్టారుదీనితో అలయాలు భక్తులతో కిట కిటలాడయి

# మీ డబ్బు.. మీ హక్కు



**నంద్యాల, అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి** మీడబ్బు మీ హక్కు అనే నినాదములో బారత ప్రభుత్వం దేశవ్యాపత్తంగా మూడ నెలల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంబించిందని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు బుదవారము కలెక్టరు చాంబరులో మీ డబ్బు మీ హక్కు అనే గోడ పత్రాకను విడుదల చేశారు యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజరు పినరసింహరావు ఎల్డీయం రవీంద్రకుమారు యూనియర్ బ్యాంకు నూనెపల్లె బ్రాంచీ మేనేజరు మల్లికార్జున డిఈఓ కెజిబివి ప్రిన్సుపల్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈకర్యాక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లైయిమ్ చేయని లేదా మరిచిపోయిన అర్థిక అస్తులను తిరిగి పొందే అవకాశము కల్పించడము తోందన్నారు. ప్రజులు బ్యాంకుల్లో డిపాజిట్ చేయడము షేర్లు మ్యూచువల్ ఫండు బీమా పాలసీఈలు మరియు ఇతర అర్థిక సాదనాలలో పెట్టుబడులు పెట్టడము ద్వారా తమ కుటుంబ భవిషత్తును సురిఓఇతము చేసుకుంటున్నారని అయితే కొన్ని సందర్బాల్లో ఈ అస్తులు పరిపక్వతకు వచ్చిన తర్వాత అబ్దిదారుల మరణం చిరునామా మార్పు లేదా నామినీ వివరాల లోపం వంటి కారణలు ఉన్నాయని చెప్పారు. అర్థికసంస్థలు సాద్యమైనంత వరకు లబ్దిదారులు లేదా వరాఇ చట్టపరమైన వారసులను సంప్రదించిప్రయోజనాలు అందించాడానికి కృషి చేస్తున్నప్పటికి కొన్ని సందర్బాల్లో అది సాద్యము కావడము లేదని కలెక్టరు పేర్కొన్నారు. ఈకారణంలగ పెద్ద మొత్తం లో నిదులు బ్యాంకులు బీమా సంస్థలు మరిచయు ఇతర సంస్థలోలమక్లైయిమ్ చేయని రూపంలో నిల్వగా మిగిలి పోతున్నాయని తెలిపారు. ఈనేసద్యములో బాతర ప్రభుత్వం సమన్వయంతో ఐదు ప్రదాన అర్థిక సంస్థలు రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా (అర్‌బిఐ)సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ అఫ్‌ఇండియా (యస్‌ఈబిఐ)ఇన్సూరెన్సు రెగ్యులేటరీ అండ్ డెవలప్‌ఎమంట్ అధార్థిఅవ్‌ఇండియా (అర్‌డిఎఐ)మిరయు ఇన్వెస్టర్ ఎద్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథార్టి (ఐఈయఫ్ఎ) కలిసి మూడ నెలుల ప్రచారాన్ని ప్రారంబించాయని కలెక్టరు తెలిసారు. బుదవారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్పరెన్సుహాల్లో జిల్లాలోపరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక సమావేశము నిర్వహించారు. ఈసమావేశములో జిల్లా పరిశ్రమల మేనేజరు యస్‌మఎహబూబ్ బాష, లీడ్ డిస్టిక్ మేనేజరు రవీంరద కుమారు డిఅర్‌డిఎ ప్రాజెక్టు మేనేజరు శ్రీదర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# రెవెన్యుసేవలు సకాలంలో అందించాలి

**నంద్యాల, అక్టోబరు. 22,ప్రభాతవార్తప్రతినిధి :**



సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవల కోసం అశతో ప్రజలు దరఖాస్తులుసమర్పిసానంతరని రెవెన్యు సేవల విషచయంలో అలశ్యము జరుగుకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెకెక్టరు రాజకుమారి సిచివాలయ సిబ్బందిని అదేశించారు. బుదవారము స్థానిక యన్‌జిఓకాలనీలో ని 18వార్డుసచివాలయంలో రెవెన్యు సంబందింత సేవల్లో అలశ్యాలు ప్రజల్లో అసంతృప్తికి దారి తీసున్న నేపద్యములో కలెక్టరు అకస్మికంగా తనికీ చేశారు. తనికీ సందర్బ ముగా సచివాలయంలో 2025 జనవరి నపుండి సెప్టెంబరు 30వరకు ప్రజల నుండి వచ్చిన 332 దరఖాస్తులను కలెక్టరు స్వయంగా పరిశీలన చేశారు. వాటిలో ఎక్కువగ శాతము దరఖాస్తులు వివిద మండలాల్లో ఉన్న భూములకు సంబందించినవి సచివాలయ పరిదిలోని ప్రజల భూసందింత అంశాలుఇతర మండలాలకు చెందిన నవి అమయె గుర్తించారు. తనికీలో ఒకే ఒక్క మ్యూటేషన్ దరఖాస్తు మాత్రమే ఎన్జివోస్ కాలనీ పరిదిలోనిదని మిగతా 331దరఖాస్తులు ఇతర మండలాల పరిదిలో ఉన్న భూములపై నమొదు ఉన్నాయని కలెక్టరు తెలిపారు. ఈ దరఖాస్తులను పరిస్కరించే ప్రక్రియను వేగవంతము చేసేలా సంబందిత మండల రెవెన్యు అదికారులకు అదేశాలు జారీ చేశారు. సచివాలయ స్థాయిలో దరఖాస్తులు పెండింగులో ఉంచకుండ తోణమే మండల రెవెన్యు కార్యాలయాలకు పంపించి సమయ పరిమితిలో పరిస్కారము జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు.

# విక్టిమ్ కాంపెన్సేషన్ కేసులపై డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్

**కర్నూలు అక్టోబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి మరియు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి బుధవారం నాడు కర్నూలు, నంద్యాల మరియు నారాయణపేట కలెక్టర్ మరియు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విక్టిమ్ కంపెన్సేషన్, అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ, హిట్ అండ్ రన్ కేసుల పై, అనాద పిల్లలకు ఆధార్ కార్డులు మంజూరు చేసే విషయంపై మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అన్యువల్ అకౌంట్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. విక్టిమ్ కాంపెన్సేషన్లో రెండు కేసులలో బాధితులకు రూ. 12,50,000/ నష్ట పరిహారం అవార్డును మంజూరు చేశారు. కర్నూలు నంద్యాల జిల్లాలలో ఉన్న హిట్ అండ్ రన్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ నందు జైలులో ఉన్న ఖైదీల విడుదల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షను నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలో ఆధార్ కార్డు లేని 125 మంది అనాథ పిల్లలను గుర్తించడం జరిగింది. ఇందులో 56 మందికి ఆధార్ కార్డులు ఇప్పించడమైనది మిగతా వారికి త్వరగా ఆధార్ కార్డు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ 2024 2025 ఆర్థిక సంవత్సరం గాను అన్యువల్ అకౌంట్స్ పై రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో అదనపు సీనియర్ సివిల్ జడ్జి దివాకర్, అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయ వాది షబుద్దీన్ మరియు మెంబర్ శివ సుదర్శన్ పాల్గొన్నారు.



# ప్రొటెక్షన్ వాచ్చర్ మృతికి కారణమైన ముద్దాయిలు అరెస్టు

: ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్

**ఆత్మకూరు, అక్టోబర్22, ప్రభాతవార్త:** అటవీశాఖలో ప్రొటెక్షన్ వాచ్చర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మినాయక్ ఈనెల 18వతేదిన రాత్రివేళ సమయంలో విధి నిర్వహణలో వెలుగోడు రేంజ్, పాములపాడు మండల పరిధిలోని బానుకచర్ల - బానుముక్కల మధ్యలో ఉన్న అటవీ ప్రాంతంలో చంగలపడె నీటి కుంట దగ్గర వన్యప్రాని వేటగాళ్లు 11 కేవి విద్యుత్ లైన్ నుంచి జి-1 జేవైర్ సహాయంతో తీగలను లాడి అడవి జంతువులను వేటేందుకు ఏర్పాటు చేసిన కరెంట్ ఉచ్చుకు తగిలి లక్ష్మినాయక్ మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. అటవీశాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ పర్యవేక్షణలో కేసును వేగవంతంగా అటవీ వేటగాళ్లను పట్టుకునేందుకు ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్‌కుమార్‌ల ఆద్వర్యంలో ఇద్దరు ముద్దాయిలను బుధవారం అరెస్టు చేయడం జరిగింది. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో మీడియా ముందు ముద్దాయిలను హాజరు పర్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మినాయక్ మృతికి గల కారణాలను డిఎస్పీ రామాంజి నాయక్ వివరించారు. మిద్తూరు మండలం తలముడిపి గ్రామానికి చెందిన తెలుగు వెంకటేశ్వర్లు(24) అనే వేటగాని ఏ1 ముద్దాయిగా, పాములపాడు మండలం వేంపెంట గ్రామానికి చెందిన మాదరం సుబాష్‌నాయుడు (21) ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని అన్నారు. అడవిలో వన్యప్రానులను వేటాడేందుకు ఉచ్చులు వేసి వన్యప్రానుల ప్రాణాలు తీస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని డిఎస్పీ మీడియా ముందు తెలియజేశారు. విధి నిర్వహణలో ఉంటూ మృతి చెందిన లక్ష్మినాయక్ కుటుంబానికి సమన్వయం చేసేందుకు కేసు దర్యాప్తులో ద్విచక్ర వాహనం సాంకేతిక ఆధారాలతో సమాచారం రావడంతో ఇద్దరు ముద్దాయిలను వెలుగోడు



- వేంపెంట రోడ్డులో గుంతకందాల గ్రామ ఊరి బయట ఉన్న కాశీరెడ్డి నాయన ఆశ్రమం వద్ద వారిని ఆదుపులోకి తీసుకోని పోలీసులు విచారణ చేయడంతో విచారణలో ఉచ్చులు వేశామని ఒప్పుకోవడంతో వెంటనే రిమాండ్‌కు తరలించిన్నట్లు విరించారు. కేసును చాకచక్యంగా దర్యాప్తు చేసి అతి తక్కువ సమయంలో ముద్దాయిలను అరెస్టు చేసిన ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డిని, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబులను, హెడ్‌కానిస్టేబుల్ ఎంఎ రమణను, కానిస్టేబుల్ బి.రామనాయుడు, టావేశ్వరుడు, షేక్షావలి, హోంగార్డు శంకర్‌లను నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్‌షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్‌లు అభినందించడం జరిగిందని మీడియా సమక్షంలో తెలియజేశారు.